


మాజీ మావోయిస్టుల గుప్పెట్లో సింగరేణి..

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 15 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 75 | పేజీలు : 12 | వెల : 5/-



## మళ్లీ శ్రమిద్దాం!

- కేసీఆర్‌ను తిరిగి సీఎం చేసేలా కృషి చేద్దాం
- కాంగ్రెస్ పార్టీ చరిత్రను గుర్తు చేస్తూ విమర్శలు
- రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం
- జూబ్లిహిల్స్‌లో ఓటమి చిన్నసెట్ బ్యాక్!
- 2014-23 మధ్య ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెల్వనే లేదు
- నిజాయతీగా కొట్లాడాం, ఏం జరిగిందో అందరికీ తెలుసు
- ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్‌కు కొత్త ఉత్సాహం
- జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత కేటీఆర్ వ్యాఖ్యలు

(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త)

జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ ఓటమిని కేటీఆర్ చిన్న సెట్ బ్యాక్‌గా అభివర్ణించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని కేటీఆర్ స్పష్టం చేశారు. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు

మిగతా 2వ పేజీలో..

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలు పొందారు. జూబ్లీహిల్స్ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం.



# నవీన్ యాదవ్!

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ జయభేరి

- 24వేల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- రెండో స్థానంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి
- ప్రజల వెన్నంటే ఉంటా : విజేత నవీన్
- విజయం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు



హైదరాబాద్- నీలగిరివార్త :

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయ కేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోట చేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పది రౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా

మిగతా 2వ పేజీలో..

## జూబ్లీహిల్స్ ప్రజలు విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్‌రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్, హరీష్ బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడి

హైదరాబాద్- నీలగిరివార్త :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని

మిగతా 2వ పేజీలో..

## రౌడీయిజంతో ఉప ఎన్నిక



- అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది
- ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ

2 లో..



## పేల్చేశారు!

- ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత
- ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

2 లో..



### 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- శాఖల వారీగా పాలసీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ ప్లానింగ్‌పై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్- నీలగిరివార్త :

డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఉపముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో..

# బీహార్‌లో ఎన్‌డిఏ సునామీ

- 202 సీట్లు గెల్చుకున్న బిజెపి కూటమి
- ఘోరంగా పరాజయం పాలైన ఎంజీబీ
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ పార్టీ
- కూటమికి ప్రధాని మోడీ అభినందనలు





పాట్నా :

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ, జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90



శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా

మిగతా 2వ పేజీలో..

## దోబూచులాడిన విజయం

ఎట్టకేలకు 14,532 ఓట్ల మెజారిటీతో తేజస్వి గెలుపు



పాట్నా :

బిహార్‌లో వైశాలి జిల్లా రాఘోపూర్ నియోజక వర్గం నుంచి బరిలోకి దిగిన రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జేడీ) నేత తేజస్వీ యాదవ్ విజయం సాధించారు. 1,04,065 ఓట్లు సాధించిన ఆయన.. ప్రత్యర్థి బీజేపీ నేత సతీశ్ కుమార్‌పై 14,532 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈసారి విజయం తమ కూటమిదేనని ఓట్ల కౌంటింగ్‌కు ముందు ప్రకటించిన తేజస్వీ యాదవ్‌కు నేడు ఊహించని పరిస్థితే ఎదురైంది. గెలుపు ఆయనతో దోబూచులాడింది. కౌంటింగ్ మొదట్లో ఫలితాలు తేజస్వీకి అనుకూలంగానే వచ్చాయి. కానీ 20 నిమిషాల తరువాత పరిస్థితి తారుమారైంది. మొదట్లో ఆయనకు 893 ఓట్ల ఆధిక్యం లభించగా 11 గంటలకు పరిస్థితి తలకిందులైంది. బీజేపీ అభ్యర్థి సతీశ్ అనూహ్యంగా పుంజుకుని 1273 ఓట్ల లీడ్‌లోకి వచ్చారు. ఆ తరువాత నుంచీ గెలుపు తేజస్వీతో

మిగతా 2వ పేజీలో..

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు



హైదరాబాద్- నీలగిరివార్త :

పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం

మిగతా 2వ పేజీలో..



### జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

- కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్

2 లో..



### నేడు బీహార్.. రేపు బెంగాల్

- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- కేంద్రమంత్రి బండి

2 లో..

## అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

- హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు
- మోడీ నేతృత్వంలో భారత్ ఆర్థికాభివృద్ధి దూకుడు
- విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



విశాఖపట్నం- నీలగిరివార్త :

అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్‌ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ

మిగతా 2వ పేజీలో..

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

### ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు.

## ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత



**శ్రీనగర్- నీలగిరివార్త :** ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత పక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి.

## దోబూచులాడిన విజయం

మొదటిపేజీ తరువాయి..

దోబూచులాడింది. మధ్యాహ్నా నికి తేజస్వీ యాదవ్ 2288 ఓట్ల మేర వెనకబడ్డారు. ఆ తరువాత కూడా బీజేపీ నేత సతీశ్ కుమార్ తన ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకుంటూ వెళ్లారు. 3.30 గంటల సమయంలో ఏకంగా 7 వేల ఓట్ల ముందంజలోకి వచ్చారు. ఆ తరువాత అరగంటకు ఏకంగా 9 వేల ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తరువాత సీన్ తిరగబడటంతో తేజస్వీకి ఊరట కలిగించింది. సతీశ్ కుమార్ యాదవ్‌పై తేజస్వీ 11 వేల ఓట్ల మెజారిటీతో పైచేయి సాధించడంతో ఆయన మద్దతుదారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 32 రౌండ్ల ఓట్ల కౌంటింగ్ జరగ్గా 29 రౌండ్లకు తేజస్వీ గెలుపు ఖరారయిపోయింది. రాఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో తేజస్వీ యాదవ్ 2015, 2020 ఎన్నికల్లో సతీశ్ కుమార్ యాదవ్‌పై వరుసగా గెలుపొందారు. తాజా ఎన్నికల్లో కౌంటింగ్ ట్రెండ్స్ కాస్త టెన్షన్ పెట్టినా చివరకు విజయం ఆయననే వరించింది.

## ప్రజల వెన్నంటే ఉంటా : విజేత నవీన్



**హైదరాబాద్- నీలగిరివార్త :** నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మ కాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొం దిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్ గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

### కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. ' కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ఆమె ట్వీట్ చేశారు. జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

## నేడు బీహార్..రేపు బెంగాల్

### మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి

**హైదరాబాద్ - నీలగిరివార్త :** నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు.

## 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు.

# మాజీ మావోయిస్టుల గుప్పెట్లో సింగరేణి..

- సింగరేణి విజిలెన్స్ వ్యవస్థకే సవాల్
- మందమర్రిలో అధికారుల బదిలీ వెనుక బ్రహ్మరహస్యం
- బదిలీతో ఆనందం, కుర్చీల కోసం కుతంత్రాలు
- మాకు సమచారం లేదు అంటూ అటవీశాఖ సమాధానం







**నీలగిరివార్త ఆదిలాబాద్‌ప్రతినిధి అనిల్ భగత్ :** సింగరేణిలో కార్మికులు, ఉద్యోగులు, కార్పొరేట్ సహా కింద స్థాయి నుండి ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు మొదలు రాజకీయ నాయకులను అన్ని పార్టీలను తారు మారు చేయడంలో దిట్టగా మారారు మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో కొందరు మాజీ మావోయిస్టులు. మావోయిస్టుల ఎన్కౌంటర్ లు, లొంగుబాటులు, కగార్ ఆపరేషన్ అనే అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అంతర్గత భద్రతకు పెను సవాల్‌గా మారిన మావోయిస్ట్ ఉద్యమం మూలాలు కోల్ బెల్ట్ లో ఉన్నాయి అని నిఘా వ్యవస్థలు గుర్తించిన కనీస చర్యలు లేకపోవడం కోల్ బెల్ట్ ప్రజలకు ఓ పరా కాష్ట. సింగరేణి సంస్థ నిబంధనలకు విరు ద్ధంగా నడుచుకుంటున్న వారి పట్ల చర్యలు తీసుకోవడంలో సింగరేణి సంస్థ అసలు సాహసం చేయలేకపోవడం గడిచిన పదేళ్లలో కనిపిస్తుంది. సంస్థకు విరు ద్ధంగా నడుచ ుకున్న కొందరి పై ఛార్జ్ షిట్ లు ఉండటం నిజాయితిగా విధులు నిర్వహిం చే అధికారులు, ఉద్యోగులను కుతంత్రాలతో ట్రాప్ చేస్తూ ఆరోపణలకు కేంద్ర బిందువుగా సామాన్యులను చిత్రీకరించడంలో మందమర్రికి చెందిన కొందరు మాజీలకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. సంస్థలో కొందరి పై ఉన్న ఛార్జ్‌షిట్‌లు తొలగించాలని యూనియన్ నేతలను, ప్రజాప్రతినిధులను వాడుకోవడం అందుకోసం మందమర్రి, శ్రీరాంపూర్, గోలేటి, గోదావరిఖనిలకు చెందిన సింగరేణి ఉద్యోగుల ముసుగులో విలేకరులు, యూనియన్‌ల పేరుతో ఇతర ఇతర ముసుగులో సామ దాన భేద దండోపాయాలను ఉపయోగిస్తూ ఓ ముఠా సమిష్టిగా అధికారులపై ఆరోపణలు చేస్తూ వారి బదిలీ లలో వంచనలతో క్రియాశీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇటీవల రామక్రిష్ణ పూర్ లోని ఆర్.కే. 3 ఫిల్టర్ బెడ్ గోదావరి ఛాంబర్ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో వృక్షాలను తొలగించడం జరిగింది. చెట్ల నరికివేత అనంతరం అక్కడ సిబ్బంది గుత్తదరుడికి అమ్మడం అక్రమంగా తర్లించే క్రమంలో అటవీశాఖ గుర్తించడంతో ఈ తతంగం సైలెంట్ గా మారింది. అటవీశాఖ అధికారు లకు తెలియదు అంటూ నేటి సమ చారం. లక్షల రూపాయల విలువ చేసే వృక్ష సంపద పంపకాల్లో తలెత్తిన సమస్యతో విషయం సింగరేణి విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లింది. విజిలెన్స్ రంగప్రవేశం సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు శ్రీధర్, రాముల నుండి వివరాలు గోప్యంగా స్వేకరించరు. ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో విద్యుత్ తీగలకు కొమ్మలు అడ్డుగా ఉన్నాయి అని అధికారుల నుండి అనుమతి పొంది ఏకంగా భారీ ఎత్తున వృక్షాలను తొలగించడం వారికి యూనియన్ నాయకులు మద్దతు ఇవ్వడంతో సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు సదురు ఉద్యోగుల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వం చూపడం జరిగంగింది. విజిలెన్స్ అధికారులు సిరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతున్న సమయంలో అధికారులకు తెలిసే ఈ చెట్ల నరికివేత జరిగింది అని నరికివేతకు పాల్పడిన వారు అనడంతో కార్పొరేట్ స్థాయిలో ఇప్పుడు అగ్గిరాజేస్తుంది. ఘటనకు పాల్పడిన ఉద్యోగుల పై చర్యల పేరుతో మందమర్రి సివిల్ డిపార్ట్మెంట్ లో విధులు కేటాయించడం అక్కడ ముందు నుండే విధులు నిర్వహించే ఉద్యోగులను విధినిర్వహణలో అణచివేయడం గమనార్హం. విధి నిర్వహణలో నిజాయితీగా ఉన్న రాము కారణంగా సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారి శ్యాంసుందర్ కారణంగా కేకే 5 గని ఉద్యోగి గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉనికి చాటుకోలేకపోతున్నారు. అసలు అధికారులు అంటే కనీసం లేకలేకుండా ఉన్న ఉద్యోగులకు అర్బన్ మావోయిస్టు, రాజకీయ నాయకులు, కార్పొరేట్ లో వీరి కోసం పనిచేసే ఉద్యోగులతో కలిసి ఇకో సిస్టమ్ ను శాసిస్తున్న ఉద్యోగులు వీరు కావడం సమాజంలో వ్యక్తుల వ్యక్తిగత సమచారం, సంభాషణలను పలువురికి చేరవేస్తూ అధికారులను కీలుబొమ్మగా మార్చుకుంటున్నారు. యూనియన్ నాయకులు, రాజకీయ నాయకులు పేరుతో వత్తిడి, తమ ఉద్యోగులు విషపూరిత చేష్టలతో విలేకరి ముసుగులో ఫోన్ సంభాషణలతో బెదిరింపులు విధి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు పడుతూ మరో చాటుకు వెళ్ళిపోవాలని ఆత్రుతగా ఉన్న రాము, శ్యాంసుందర్ లకు బదిలీలు జరిగాయి. అధికారులైన రాము, శ్యాంసుందర్ లు బదిలీతో కార్యాలయంలో కుర్చీల కోసం కుతంత్రాలు జరుగుతూనే ఉన్నాయి. సింగరేణిలో రాజకీయ జోక్యం తారాస్థాయికి చేరుకోవడం కార్మికులు, ఉద్యోగులు, అధికారులు స్వేచ్ఛగా న్యాయంగా, ధర్మబద్ధంగా విధులు నిర్వహించే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పుడు తీసుకోవాల్సింది క్రమశిక్షణ చర్యలు అది లేకుండా రాము స్థానంలో రామరాజు వచ్చిన శ్యాంసుందర్ స్థానంలో మరోకరు వచ్చిన మందమర్రి ఏరియాలో మార్పు రాదు. ఇప్పటికైనా సింగరేణి ఉన్నత స్థాయి అధికారులు ముఠా పై చర్యలు తీసుకుంటే తప్ప సంస్థకు, సమాజానికి న్యాయం జరగదు.

## జూబ్లీహిల్స్‌ప్రజలు విలక్షణమైన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ శ్రమిద్దాం!

మొదటిపేజీ తరువాయి..





సహజం. ముందుకు పోదాం, కార్యకర్తలు సన్నద్ధం కావాలి. మరింత బలంగా పనిచ ద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వర కూ శ్రమిద్దాం!అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

### నిజాయతీగా కొట్లాడాం..

గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓట రుకు ధన్యవాదాలు. అంటూ కేటీఆర్ అన్నారు. ఎన్నికల తీరుపై కేటీఆర్ పరోక్షంగా వ్యాఖ్యా నించారు. ఈ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడామని ఎన్నికలు ఎలా జరిగాయో? అందరికీ తెలుసన్నారు. వాటి గురించి తాను మాట్లాడనని ప్రచారం ముగిసే వరకూ ఒకర కంగా ముగిశాక మరో రకంగా జరిగాయంటూ అధికార పార్టీ పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

### 2014-23 మధ్య కాంగ్రెస్ గెల్వలేదు

2014-23 మధ్య ఏడు ఉపఎన్నికలు జరిగాయి.అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. పదేళ్ళ ప్రభుత్వం నడిపిన ఓ జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే మేము రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. అని కేటీఆర్ పేర్కొన్నారు. తమ పార్టీ కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించకుండా చాలా హుందాగా పోరాటం చేసిందని, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

మొదటిపేజీ తరువాయి..

విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడింది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## బీహార్‌లో ఎన్‌డిఎ సునామీ

మొదటిపేజీ తరువాయి..



పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఏన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్ధాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## నవిన్ యాదవ్!

మొదటిపేజీ తరువాయి..

సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు.

## బాబు రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి..

నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తో

## సంబరాలు చేసుకున్న నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25000 వేల మెజారిటీతో ఘన విజయం సాధించినందుకు నవాబుపేట మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీటు పంచుకొని సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి చిట్టి గిద్ద మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి సేవాదళ్ ప్రెసిడెంట్ మల్లేశం పుల్మామిడి గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి నర్సింలు ఫుల్ మామిడి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమీర్ మిరాజ్ సింగపురం వెంకటరెడ్డి పులమద్ది రాములు వ్యాసం మల్లికార్జున్రెడ్డి రవీందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్ సికిందర్ రెడ్డి సామ శశివర్ధన్ రెడ్డి సామ హనుమంత్ పైండ్ల శ్రీనివాసరెడ్డి శేఖర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపు తో కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లో ఘనంగా సంబరాలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తాలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ప్రజాపాలనకు, సంక్షేమనికి కట్టుబడి ఉన్నారని ఋజువు చేసినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనియంగా పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగు నూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలో గండి మైసమ్మ చౌరస్తాలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా టపాసులు కాల్చుతూ మిఠాయిలు పంచుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎ ఆర్ సాధు యాదవ్, సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు దుండిగల్ మున్సిపల్ గ్రామ మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్ ముత్యం రెడ్డి రచ్చ నాయక్, మైనార్టీ అధ్యక్షులు అక్బర్ భాయ్, కాజా భాయ్, గజేంద్ర, మల్లేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు




# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 57 మందికి జరిమానాలు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త..

## సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నిర్వహించగా 57 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 57 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.02 కి ఒక్కొక్కరికి 6000/- రూపాయలు జరిమానా, 12 మందికి ఒక్కోక్కరికి 5000/- రూపాయల జరిమాన, ఒక్కరికి 4000/- రూపాయల జరిమాన, 42 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా మొత్తం 57 మందికి జరిమానాలు విధించారు ఇచట సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నీలగిరి వార్త

మన కోసం మన వార్త



శనివారం
15.11.2025

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఖరారు?

ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహణ - దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు - సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్!-బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయింపు -కొన్నివర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందన్న భావన -బీసీనాయకులకు,ప్రజాప్రతినిధులకు న్యాయపరచిక్కులు తెలిపేఅవకాశం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయంతో ప్రభుత్వానికిఊహించని ఉత్సాహం ఈ గెలుపు ను పునాదిగాచేసుకుని స్థానిక సంస్థలఎన్నికలకు సంసిద్ధం










**చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని,రాజకీయం గా కొత్తబలాన్ని ఇచ్చింది. ఈ గెలుపు ను పునాదిగాచేసుకుని ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు.

**దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.ప్రస్తుత పరిణామాలు గమనిస్తే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లపై కాంగ్రెస్ పట్టును స్పష్టంగా తెలియజేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది. ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.

# గంజాయి కి వ్యతిరేకంగా జగద్గిరిగుట్టలో

## - విజయవంతంగా మానవహారం కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నేడు జగద్గిరిగుట్ట బస్టాప్ లో అఖిలపక్ష పార్టీల నాయకులు మరియు బస్తీ కమిటీల నాయకులు విద్యార్థుల ఆధ్వర్యంలో మానవహారాన్ని నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుట్ట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ రెడ్డి హాజరై ప్రజల సహకారం తో జగద్గిరి గుట్టలో గంజాయిని నిర్మూలించడానికి పనిచేస్తామని శాపదం చేయించారు. గంజాయి ఆరోగ్యాన్ని పాడు చేయడమే కాకుండా సమాజంలో ఆశాంతిని సృష్టిస్తుందని, గంజాయి కి ఎక్కువగా విద్యార్థులు, యువకులు అలవాటు పడుతున్నారని దానికి ముఖ్య కారణం ఒత్తిడి, పని భారం, తల్లిదండ్రులు వారిని సరిగ్గా పట్టించుకోకపోవడం, చదువు లేకపోవడం లాంటి కారణాలని కాబట్టి గంజాయి కి అలవాటు పడకుండా ఉండాలంటే చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాల్గొంటే ఒత్తిడిని తట్టుకోగలుగుతారని , గంజాయి కి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమాలను కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఇంకా చైతన్యవంతం చేసి జగద్గిరిగుట్టలో గంజాయి లేకుండా చేయాలని, జగద్గిరిగుట్టలో ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలు అఖిలపక్ష పార్టీల నాయకులు కలిసి స్వచ్ఛందంగా చేయడం ఒక మంచి ముందడుగు అని రానున్న రోజుల్లో కూడా గంజాయికి వ్యతిరేకంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ,సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు ప్రజానాట్య మండల అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, సాయి పంతుల, జనసేన అధ్యక్షుడు సతీష్, టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాజిద్ ,సోషల్ వర్కర్ చికిలే మధుబాబు, హెల్పింగ్ హార్ట్స్ విజయ్, ప్రజానాట్యమండలి బాబు,వివిధ బస్తీల నాయకులు సదానందం, ఖయ్యాం ,సాయిలు, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి ,వెంకటేష్, కుమారస్వామి, అరుణ్, పవన్ రెడ్డి, ప్రవీణ్, జార్జ్, క్యాబ్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ ఎం సిపిఐ నాయకులు రవీందర్ గౌడ్ మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమా వతి, త్రివేణి ,సరిత, ఇంద్ర, జయ, యువజన నాయకులు కీర్తి, వంశీ ,జంబు శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని మానవహారం కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.




# ఆపద సమయంలో ఆపద్బంధువు మా నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 – జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన నాగుల కృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితుడు నాగుల కృష్ణ కు 1,10,000/- రూపాయలను మంజూరు చేయించగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితుడికి ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆపద సమయంలో ఆపద్బంధువు మా నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఆజమ్, పాపులు గౌడ్, శశిధర్, ఖయ్యూమ్, బివిఎస్ఆర్ నాని తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్.రెడ్డి నగర్ లో ఘనంగా లయన్ కబ్ కిడ్స్ వేర్, స్టూడియో ప్రారంభం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్ 14 ):

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.డి.రెడ్డి గార్డెన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లయన్ కబ్ కిడ్స్ వేర్ స్టూడియోను శుక్రవారం ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బి.యన్.రెడ్డి నగర్ లో కిడ్స్ వేర్ స్టోర్ ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చిన్నారులకు నాణ్యమైన వస్త్రాలు తక్కువ ధరలో అందించాలని నిర్వాహకులకు సూచించారు. వారు వ్యాపార రంగంలో మరింత ఎదిగి మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సాయి కృష్ణ యాదవ్, నిఖిల్ కుమార్ మాట్లాడుతూ.. తమ స్టోర్ లో 15 సంవత్సరాల చిన్నారుల వరకు అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కెమికల్స్ ఉపయోగించకుండా తయారుచేసిన వస్త్రాలు తమ ప్రత్యేకత అని చెప్పారు. దీనివల్ల చిన్నారులకు వస్త్రాలు ధరించినప్పుడు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. షాపు ప్రారంభోత్సవం సందర్భంగా 2025 నవంబర్ 14న జన్మించిన చిన్నారులకు దుస్తుల కొనుగోలుపై జీవితాంతం 50 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. అలాగే 3 వేల రూపాయల పైన షాపింగ్ చేసినట్లయితే చిన్నారులకు ఉచితంగా ఫోటో షూట్ చేసి పోర్టు



ఫోలియో ఇస్తామన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు తమ స్టోర్ ను సందర్శించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళల సమగ్రాభివృద్ధికై ఐద్వా నిరంతర కృషి

**ఇంటింటికి అఖిలభారత ఐద్వా మహాసభల ప్రచారం**

**ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14

మునగాల:మహిళల అభ్యున్నతికోసం విభిన్న రూపాల్లో నిరంతరం కృషిచేస్తున్న సంఘం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) అని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి పేర్కొన్నారు. 2026 జనవరి లోహైదరాబాద్ నందు జరగబోయే ఐద్వా అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నేడు మునగాల మండలం, నరసింహులగూడెంలో గ్రామ కమిటి ఆధ్వర్యన ఇంటింటికి కరపత్రం అందజేస్తూ, అలాగే భవిష్యత్ ఉద్యమ అవసరాలకు నిధి సేకరణ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిఘటించకపోవడం వల్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతి చేసుకునే వస్తువులపై 50% సుంఖాలు పెంచుతూ పోవడం వల్ల ప్రతి కుటుంబం, ప్రధానంగా మహిళలు, పిల్లలపై ప్రతికూల ప్రభావం పడనున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సుంఖాల భారాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాల్లోకి రావాలని ఈ సందర్భంగా అవగాహన కలిగిస్తూ నేడు గ్రామంలో వారు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వాలు ఆర్థిక భారాలు మోపినప్పుడల్లా మహిళలే తమ ఆరోగ్యాన్ని పక్కకుబెట్టి పొదుపు చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.సామాజిక, ఆర్థిక సమస్యలపై



మహిళలు నడుంబిగించాలని, పోరాడితేనే ఏదైనా సాధించుకోగలమని, మహిళలపై రోజూ జరుగుతున్న రకరకాల హింసాత్మక ఘటనలకు మత్తుపధార్థాలు, గంజాయి అమ్మకాలు గల్లీ, గల్లీ కి విస్తరంచకుండా మహిళలు ఎక్కడికక్కడ అడ్డుకుంటూ ఉండాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విమలమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ, నాగమణి, దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ విక్టరీ తో..కాంగ్రెస్ కు ఓటమి లేదు

**అభివృద్ధికి డోకా లేదు...**

**స్థానిక ఎన్నికల్లోను జూబ్లీహిల్స్ ఫలితమే పునరావృతం .**

**జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డా..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ సాధించడంతో ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కు తిరుగులేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తారని తెలిపారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అక్కడి ప్రజలు నిరూపించారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 25 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ కు రాజేందర్ రావు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సింపతి ఏమాత్రం పని చేయ లేదని ప్రజలు ఆదరించలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రికార్డు అని రాజేంద్రరావు అన్నారు.నవీన్ యాదవ్ అతని తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేశారనీ, వాటిని జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పి కొట్టారని బీఆర్ఎస్ నేతలకు తగిన గుణపాఠం చెప్పారని మండిపడ్డారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరికి రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి జూబ్లీహిల్స్ లో అన్ని వర్గాల ప్రజలు మైనార్టీలు సినీ పరిశ్రమకు చెందిన వారు ప్రతి ఒక్కరు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక రాబోయే రోజుల్లో మరింత రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తారని రాజేందర్ రావు తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ ఫలితాలు పునరావృతం అవుతాయనీ, ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని రాష్ట్రంలో తిరుగు లేదని రాజేంద్రరావు పేర్కొన్నారు.

# జూబ్లీ హిల్స్ లో.. కాంగ్రెస్ జెండా

**నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిజల్ట్ ఉంటుందన్న సుడా చైర్మన్ జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకు,జూబ్లీ హిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సుడా చైర్మన్ జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచినందుకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు జరిపారు. సంబరాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్యాండు కొట్టి,టపాసులు కాల్చి, స్వీట్లు పంచి కార్యకర్తలు నాయకులతో కలిసి డ్యాన్స్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి జూబ్లీ హిల్స్ ప్రజలు పట్టం కట్టారని రాబోయే రోజుల్లో నగరపాలికలతో పాటు అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిజల్టు ఉంటుందని అన్నారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తోందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,



లక్ష్మణ్ కుమార్ మరియు ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి జూబ్లీ హిల్స్ లో పని చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సంబరాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బ్యాండ్ వాయిస్తూ నినాదాలు చేస్తూ ఉత్సాహంతో డ్యాన్స్ చేస్తూ సంబరాలు జరిపారు.

# దత్తత మాసం పై సమీక్ష పెంచే స్థోమత లేని పిల్లల్ని దత్తత కోసం అప్పగించవచ్చు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొన్నిసార్లు పిల్లలను పెంచే స్థోమత లేనటువంటి తల్లితండ్రులు తమ పిల్లల్ని దత్తత కోసం అప్పగించవచ్చని తెలిపారు. కొందరు తల్లితండ్రులు పిల్లలను రోడ్డు మీద వదిలేస్తున్నటువంటి సందర్భాలను మనం చూస్తున్నాం కాబట్టి ప్రభుత్వం ఇలాంటి పిల్లల కోసం ఒక చక్కని మార్గాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు.ప్రస్తుతం దత్తత కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు కాబట్టి ఎవరికైనా పిల్లలు పెంచే శక్తి లేనట్లయితే వారు వద్దు అనుకున్నట్లయితే పిల్లలని ప్రభుత్వ శిశు సంరక్షణ కేంద్రాలకు అప్పగించాలని, వారిని చట్ట ప్రకారం దత్తతకు పంపిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. దత్తత అవగాహన మాసం సందర్భంగా ఈ విధానం ఆమె సమీక్ష సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించారు. దత్తత గురించి సూచనలు అందించడం జరిగింది. ఎవరికైనా అవాంఛత గర్భం వచ్చినట్లయితే లేదా పెంచే శక్తి లేకుండా ఉన్నట్లయితే వారిని చెట్ల పొదలలో అక్కడ ఇక్కడ పడవ వేయడానికి బదులుగా ప్రభుత్వ నిర్దేశిత ప్రదేశాల్లో సరెండర్ చేయాలని, లేదా ప్రభుత్వం నిర్దేశిత స్థలాల్లో లేదా బాలల సంక్షేమ సమితి సిడబ్ల్యుసి కి అప్పగించాలని



సూచించారు. పిల్లలను అప్పగించినట్లయితే దేశంలో చాలామంది దత్తత కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు చట్టప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఆ పిల్లలకు మంచి జీవితాన్ని, వెలుగులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మాసం దత్తత అవగాహన మాసం కాబట్టి ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,జిల్లా బాలల హక్కుల అధికారి కవిత, ప్రొటెక్షన్ ఆఫీసర్ గగన్ పాల్గొన్నారు.

# మౌంట్ ఎల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్14):

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీలోని మౌంట్ ఎల్లీ పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పలు గేమ్స్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రముఖుల వేషధారణలతో అలరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# స్వామియే... శరణం అయ్యప్ప

**హరిహర సుతుడు, ఆనంద చిత్తుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బ్యాగరీ యాదగిరి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వై.రాజన్ నంబూద్రి గురుస్వామి కరకములములచే నిర్వహించిన "శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహర సుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిహర సుతుడు, ఆనంద చిత్తుడగు అయ్యప్ప స్వామి దయ, కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి చందు ముదిరాజ్, శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆహ్వానితులు కన్నెస్వామి బ్యాగరి వివేక్, 10వ డివిజన్ అధ్యక్షులు పి.నాగేష్ (సన్నీ), సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, జగన్, దుర్గయ్య, సాంబశివారెడ్డి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు మాత్రమే ఉచిత ఆటోసర్వీస్...... లతీఫ్

నీలగిరి వార్త వైరాబీ/

వైరా మండలం. కేజీ సిరిపురం గ్రామానికి చెందిన లతీఫ్ ఒక నిరుపేద వ్యక్తి ఇతను గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ఆటో సర్వీసు చేస్తుంటాడు. లతీఫ్ రోజు ఆటో నడుపుతేనే ఇంట్లో గడిచిపోయేది .అలాంటి లతీఫ్ ఎక్కడ గర్భిణీ స్త్రీలు ఉన్నా కూడా ఫోన్ చేయడంతో వచ్చి హాస్పటల్ చూయించుకొని ఇంటిదగ్గర దించేవాడు పుణ్య పురం గ్రామానికి చెందిన అనే గర్భిణీ స్త్రీని టెస్ట్ నిమిత్తం వైరా, హస్పటల్ తీసుకొని వెళ్లడం జరిగింది .

ఇట్లు.....మీ....... లతీఫ్, సోషల్ వర్కర్, కేజీ సిరిపురం గర్భిణీ స్త్రీలకు ఉచితంగా 24 గంటలు ఆటో సర్వీస్ చేయబడును. ఆటో మీద రాయించుకున్నాడు ఫోన్ నెంబర్ ఆటో టాబు మీద వేయించినాడు ఫోన్ నెంబర్ 96037478 78



# విద్యను ఇష్టంగా చదవడంతోపాటు ఒక నిర్దేశాన్ని ఎంచుకొని అభ్యసించాలని విద్యార్థినీలకు సూచించారు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం కొడంగల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల మనుగడ, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు అధిగమించే విధంగా విద్యనభ్యసించాలన్నారు. వివిధ భాషల మీద పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. చదువుకున్న కళాశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మన కళ ఎప్పుడు గొప్పగా ఉండాలని అదే విధంగా నమ్మకంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. పెద్దలు తలదించుకునే విధంగా మన ప్రవర్తన ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. వివాహాల విషయంలో చట్టబద్ధంగా ఉండాలని, చట్టాలకు వ్యతిరేకంగా బాల్యవివాహాలు జరిపించినట్లయితే వివాహాలను ప్రోత్సహించిన వారికి, తల్లిదండ్రులపై చట్ట చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతున్న నేపథ్యంలో 1098 సమాచారం ఇవ్వాలని, సమాచారానికి ఇచ్చిన వ్యక్తుల యొక్క పేర్లు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు. బాల్యవిహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి పోషక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినిలు తమ ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకొని ప్రదర్శించడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన కరాటే , నృత్య ప్రదర్శనలు, బాల్య వివాహాలపై జరిగే నష్టాలపై బుర్ర కథ ద్వారా సూచించిన విషయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే విధంగా విద్యార్థినీలు తయారు చేసిన క్రాఫ్ట్ పరికరాలను చూసి కలెక్టర్ విద్యార్థినిలను ప్రశంసించారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, మెరిటోరియల్ సర్టిఫికెట్లను అందచేశారు. అనంతరం చేయి చేయి కలుపుదాం బాల్య



వివాహాలను అరికడుదాం ప్రచార రథాన్ని కలెక్టర్ ప్రారంభించారు. యంగ్ ఓరేటర్ క్లబ్ మిడ్ ఇయర్ సోకేస్ బాగుంది: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తదనంతరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన యంగ్ ఓరేటర్ క్లబ్ మిడ్ ఇయర్ సోకేస్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వీక్షించారు. విద్యార్థినిలు నిర్వహించిన ఆంగ్ల భాష సంభాషణ కు సంబంధించి ఉపాధ్యాయులు, విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిఎంహెచ్ఓ స్వర్ణ కుమారి, ఏఎంఓ రామ్ మస్తా, వైఓసి జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషా రాణి, సిడిపిఓ కాంతా రావు, కళాశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఎంఇఓ రామిరెడ్డి, జిసిడిఓ శ్రీదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ రోడ్డు ప్రమాదంలో తల్లి తండ్రిని కోల్పోయిన చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి

### - అనాథలైన చిన్నారులకు రెండు లక్షలు ఆర్థికసాయం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.



## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మువ్వ సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్, టీం సభ్యుల ఆధ్వర్యంలో మువ్వ సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మియాపూర్ 108 డివిజన్ కి చెందిన డి.ఎస్. ఆర్. కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రశాంత్, భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్ రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, మధు సుధన్ రెడ్డి, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ లు మువ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాలతోవారు మువ్వా సత్యనారాయణ ను సత్కరించడంతో పాటు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం చారిత్రత్మకం : అర్థ. సుధాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా తెలంగాణ శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేయడం జరిగింది ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తుందని దీమా వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి నాయకులు కార్యకర్తలు ప్రజలకు మిఠాయిలు తిన్పించరు ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీ లో జోష్ నింపిందని బిఆర్ఎస్ ఎన్ని ప్రయత్నలు చేసిన ప్రజలు వారి మాటలను విశ్వశించలేకపోయారని తెలిపారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మాజీ మున్సిపల్ చైర్మన్ వి. సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాజీ - ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా శుక్రవారం సీఎం నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కారించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## 2026 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో మెరుగైన లాభాల్లోకి తిరిగి వచ్చిన ఐస్ మేక్

**హైదరాబాద్ నీలగిరి వార్త.**



పారిశ్రామిక, వాణిజ్య , పాడి పరిశ్రమ రంగాలలో వినూత్న శీతలీకరణ పరిష్కా రాలను అందించే ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (ఎన్ ఎస్ ఈ: ఐస్ మేక్ ) సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. మెరుగైన డిమాండ్, కార్యాచరణ పునరుద్ధరణను ప్రతిబింబిస్తూ, బలమైన ఆదాయ వృద్ధిని కంపెనీ నివేదించింది. దీనితో పాటుగా లాభదాయకత బాట పట్టినట్లు వెల్లడించింది. బలమైన ఆదాయ వృద్ధి మరియు లాభదాయకత 2 ఎఫ్ వై 26 (స్టాండలోన్)లో, కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం ?148.70 కోట్లుగా ఉంది, ఇది ఇయర్ ఆన్ ఇయర్ 47 శాతం మరియు త్రైమాసికానికి 33 శాతం వృద్ధిని నమోదు చేసింది. పన్నుకు ముందు లాభం (పిబి టి) ?1.97 కోట్లుగా కంపెనీ నివేదించింది, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పి పటేల్ మాట్లాడుతూ మా ప్రధాన వ్యాపార విభాగాలలో మెరుగైన మార్కెట్ ట్రాక్షన్ ద్వారా బలమైన రికవరీని రెండవ త్రైమాసికం ప్రతిబింబిస్తుంది. మా విస్తరణ వ్యూహం ద్వారా రాబోయే త్రైమాసికాల్లో లాభదాయక వృద్ధిని అందించగలమని మేము నమ్మకంగా ఉన్నాము.సుమారు ?160o కోట్ల బలమైన ఆర్డర్ బుక్, విస్తరిస్తున్న ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో మరియు స్పష్టమైన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌తో, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఆరోగ్య సంరక్షణ , లాజిస్టిక్స్ రంగాలలో శీతలీకరణ మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చటానికి మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకి ధన్యవాదాలు

### మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి నగేష్ నాయక్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బూత్ నంబర్ 118 అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది, దీనికి మేము వేం నరేందర్ రెడ్డి , పటేల్ రమేష్ రెడ్డి మరియు స్థానిక నాయకత్వం, మాధాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ,నవీన్ యాదవ్ విజయానికి అత్యధిక ఓట్లు అందించినందుకు గర్వంగా ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి అండగా నిలిచిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ కేడర్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.నగేష్ నాయక్ తెలిపారు.

## తాండూరు నూతన డిఎస్పీగా యాదయ్య భాద్యతలు

**తాండూరు,నవంబర్14**

**నీలగిరివార్త:**




తాండూరు నూతన డిఎస్పీగా నర్సింగ్ యాదయ్య భాద్యతలు చేపట్టారు. ఇక్కడ తాండూరు డీఎస్పీగా పనిచేసిన బాలకృష్ణారెడ్డిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఆయన స్థానంలో పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ డీఎస్పీగా పనిచేస్తున్న నర్సింగ్ యాదయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం నర్సింగ్ యాదయ్య తాండూరు డీఎస్పీగా భాద్యతలు చేపట్టారు.

## బీడీఎల్ ఎల్ ఐ జీ ప్రధాన రహదారి చెత్త తో ప్రజలకి ఇబ్బందులు

### జి హెచ్ ఎం సి అధికారుల పిర్యాదు చేసిన బిజెపి సంగారెడ్డి అధ్యక్షురాలు స్పందించిన అధికారులు..

**పటాన్ చెరు నీలగిరి వార్త ..**

సంగారెడ్డి జిల్లా ఆర్సీపురంలోని బీడిఎల్ ఎల్ఐజీ ప్రధాన రోడ్డుపై చెత్తను వేయడంతో స్థానికులు చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు, బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అధికారి విజయ్ కుమార్ ఆ ఏరియాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా చోట్ల చెత్తను వేయకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, చెత్త వేయకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారు. వెంటనే జిహెచ్ఎంసి సిబ్బందితో చెత్తను తొలగించే పనులను చేపట్టారు. అదేవిధంగా స్థానిక ప్రజలు కూడా రోడ్లను, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని చెత్తను వేయకూడదని విజ్ఞప్తి చేశారు ,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి,నందరెడ్డి, కంజర్ల కృష్ణమూర్తి చారి , రాఘవేందర్ రెడ్డి,రాజేశ్వరి, కిష్టన్న,రాములు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల లో బిజెపి మహిళా మోర్చ, దిశ కమిటీ సభ్యురాలు సుజాత

**పటాన్ చెరు నీలగిరి వార్త..**

పలు వివాహ వేడుకలకు హాజరైన జిల్లా బిజెపి సీనియర్ నాయకురాలు, మహిళా మోర్చ, దిశా కమిటీ సభ్యులు శ్రీమతి కె.సుజాత గురువారం నవంబర్ 13న పటాన్ చేరుకు చెందిన శ్రీమతి భాగ్యలక్ష్మి టప్ప కృష్ణ ముదిరాజ్ ల ద్వితీయ పుత్రుడు చిరంజీవి ప్రణీత్ వివాహం మేఘన తో జి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీమతి కె సుజాత పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహవేడుకల కార్యక్రమంలో పలు పార్టీలకి చెందిన స్థానిక ప్రజాప్రతి నిధులు, సీనియర్ నేతలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,నవంబర్ 14 వార్త :**

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూర్ మండలం, తాండూరు పట్టణానికి చెందిన 120 మంది లబ్ధిదారులకు రూ. 1,20,13,920 విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, ఉత్తమ్ చెంద్, అభిబ్ లాల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలి**

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 14:

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను విద్యార్థులకు సూచించారు. మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థుల ందరూ మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహానీయుల త్యాగాలను పిల్లలకు వివరించారు. ప్రపంచంలో ఉత్తమ శక్తిగా ఎదిగే అవకాశం మన దేశానికే ఉందని అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థుల అలవర్చుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో, దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాలల దినోత్సవాన్ని పిల్లల హక్కులు, సంక్షేమం మరియు విద్యను ప్రోత్సహించ డానికి అంకితం చేయబడిందని తెలిపారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, డాన్స్ మాస్టర్




తరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

దేవరకొండ నీలగిరి వార్త

ఉమ్మడి నల్గొండ జిల్లా 69వ ఎస్ జి ఎఫ్ ఐ కరాటే పోటీలకు దేవరకొండ మండలానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు జె కె ఏ ఐ షాటకాన్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ తెలిపారు. అండర్-17 బాలుర,బాలికల 58 కేజీ విభాగం నుండి గుండాల శివరామకృష్ణ, 52 కేజీ విభాగంలో కొండపల్లి అక్షయ , అండర్-14 బాలుర బాలికల 46 కేజీ విభాగంలో నుండి అభిష తెబాయ్ ,45 కేజీ విభాగంలో ఆర్ .సాయి ప్రశాంత్ ,38 కేజీ విభాగంలో శ్రీరాముల అనంతలక్ష్మి దేవరకొండ జెకె ఏ ఐ కరాటే అసోసియేషన్ నుండి గెలుపొందారు, వారికీ దేవరకొండ ఎస్సై చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్ అందజేశారు. ఆర్కె సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, అలంపల్లి రాము, డాన్స్ మాస్టర్ జగన్, గుండాల వెంకట్ యాదవ్ , విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



# గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలు

**పుస్తక పఠనం వలన జ్ఞానం పెరుగుతుంది....**

**జిల్లా అదనపు కలెక్టర్ సీతారామ రావు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

58వ గ్రంథాల వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామ రావు అన్నారు. జిల్లాగ్రంథాలయం నందు జరిగిన 58వ గ్రంథాలయ వారోత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ శాలువాతో వారిని సన్మానించారు. గ్రంథాలయ ఆవరణలో ఉన్న వట్టి కోట ఆల్వార్ స్వామి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ జెండా ను ఎగురవేశారు. అదనపు కలెక్టర్ సీతారామారావు జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమం లో సరస్వతి దేవి, డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు గ్రంథాలయంతో అనుబంధం ఉందని, హుజూర్ నగర్ నందు ఇంటర్మీడియట్ చదువుకునే సమయంలో గ్రంథాలయంతో అనుబంధం ఏర్పడిందని, కావాల్సిన పుస్తకములు గ్రంధాలయం నందే వినియోగించుకొని ఈరోజు ఇంత ఉన్నత స్థితిలో ఉండటం జరిగిందని అన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఒకప్పుడు ఇప్పుడున్న టెక్నాలజీ లేకపోవడం మొబైల్ లు లేకపోవటం వలన పుస్తక పట్టణం అనేది మాకు ఒక వ్యసనంగా ఉన్నదని అందుకనే ఎక్కువ సమయము గ్రంథాలయం నందు గడపడం జరిగేదని వారు పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయాలను వినియోగించుకొని, రాబోయే నోటిఫికేషన్లలో కూడా మీరందరూ కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలని పాఠకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ యానాల యాదగిరి రెడ్డి , ఇండియన్ గ్యాస్ అధినేత తోట శ్యామ్ ప్రసాద్, అసిస్టెంట్ లైబ్రరియన్ వి శ్యామ్ సుందర్ రెడ్డి, లైబ్రరియన్స్ ఎంవి రంగారావు, కే విజయభాస్కర్, పి సృజన, నిర్మల, లక్ష్మమ్మ, భవాని శ్రీను, సోషల్ వర్కర్ ఆలూరు విక్టర్ గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బీజేపీ మండల శాఖ ఆధర్యంలో విజయోత్సవ సంబరాలు

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 14:

బీహార్ ఎన్నికల ఫలితాలలో భాగంగా ఎన్ డిఏ ప్రభుత్వం భారీ విజయం సాధించినందుకు మండల కేంద్రంలోఅంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది.భారత ప్రధానమంత్రి మాన్య శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకే బీహార్ ప్రజలు ఎన్ డిఏ కి పట్టాం కట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, కామిశెట్టి శ్రీనివాస్,నాంపల్లి శంకర్,కర్నాటి సాంబశివ,పొలగోని నాగరాజు, సుంకరి శంకర్ గౌడ్, నాంపల్లి శివ, ధరమ్ సింగ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు:ఎస్ ఆర్ డీజీ మిర్యాలగూడ ప్రిన్సిపాల్ డాక్టర్ జానీ

**ఘనంగా ఎస్ఆర్ డిజి స్కూల్ లో చిల్డ్రన్స్ డే సంబరాలు**

నీలగిరి వార్త/ నవంబర్ 14/ మిర్యాలగూడ

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నివాళులర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలో చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని, అందుకు తల్లిదండ్రులు పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. చెడు మార్గం వెళ్తున్న మొబైల్స్ కు కు దూరంగా విద్యార్థులను ఉంచాలని తెలిపారు. చిన్నారులు ప్రత్యేకంగా టీచర్స్ డాన్సులతో అలరించారు. ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జాని వాళ్లకి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి స్నేహలత టీచర్స్, పాల్గొన్నారు.




# ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ లో నేడు మాజీ దేశ ప్రధాని జవహర్ లాల్ అవార్డ్స్ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా కరాటే చిన్నారుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కె సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపి వారి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎక్సజ్ ఎస్సైనర్సింహా సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి నెహ్రు గారికి పిల్లల పట్ల ఉన్న ప్రేమ, ఆప్యాయత వలన ఆ మహనీయుని జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో అనందం అని, నేటి పిల్లలే రేపటి పౌరులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్,అలంపల్లి రాము, డాన్స్ మాస్టర్ జగన్, గుండాల వెంకట్ యాదవ్, విద్యార్థుల తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జయ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయ చిన్నారులు జాతీయ నాయకులు, దేవతామూర్తుల అవతారాలతో తయారై వేడుకలకు వన్నె తెచ్చారు. చాచా నెహ్రూ భరతమాత మరియు తెలంగాణ తల్లి రూపాలు వేడుకకు ఆకర్షణగా నిలిచాయి. బాలా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# సాయి గాయత్రి పాఠశాలలో ఘనంగాస్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

**నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు**

**ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14

మునగాల:సాయిగాయత్రిలో స్వపరిపాలన దినోత్సవం స్వతంత్ర భారత మొదటి ప్రధాని పండిట్ జోహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మునగాలలోని సాయిగాయత్రి విద్యాలయలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది, ఈకార్యక్రమంలో పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థు లే ఉపాధ్యాయులుగా వారి సహ విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈకార్యక్రమం విజయవంతంగాపూర్తయిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసి వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో కే రమేష్ దీన్ దయాల్, మరియు ఎంపీ ఓ నరేష్, లు హాజరై అబాకస పరీక్షలో విద్యార్థినీ విద్యార్థులలో చక్కని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. అదేవిధంగా స్వపరిపాలన దినోత్సవంలో విజేతలకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు భావిభారత పౌరులను చక్కని విద్యను అభ్యసించి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకత్వ లక్షణాలు నేర్చుకొని దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చెందేటట్లుగా ముందుకు నడపాలని విద్యార్థులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన జన్మ దినోత్సవ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు ఈ సమావేశానికి పిలవగానే విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించినందుకు ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ ని ఎం.పీ.ఓ. నరేష్,పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి అర్వపల్లి ఉషారాణి, ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.



# నవీన్ యాదవ్ గెలుపు పట్ల బాణాసంచా కాల్చి సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలు గెలుపుకు దోహదం చేశాయని తెలిపారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తో మల్లేపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మల్లేపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు భారీగా చేరి టపాసులు కాలుస్తూ, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ ప్రజల గుండెల్లో మరోసారి చోటు సంపాదించింది. వచ్చే ఐదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు సేవలు అందిస్తుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలి ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

### మధ్యాహ్నం భోజన బియ్యాన్ని పరిశీలించిన ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ నవంబర్ 14:**

మునగాల:ప్రభుత్వం అందించే సన్న బియ్యం ద్వారా విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంపిడిఓ కుంటల రమేష్ దీన్ దయాల్, అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని,జడ్పీ హైస్కూల్, లో ప్రభుత్వ అందిస్తున్న మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించి మాట్లాడారు మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన బియ్యాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని వాడుకోవాలని అన్నారు అదేవిధంగా భోజనాన్ని వండేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ ఉత్తర్వుమేరకు ఏర్పాటుచేసిన మెనూని సక్రమంగా పాటించాలని మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు, పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న బియ్యాన్ని,వంటసామాగ్రిని పరిశీలించుకోవాలని సూచించారు, ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, భోజన ఏజెన్సీలు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల్లో నవీన్ యాదవ్, నుఅత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

### మునగాల మండలకాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14**

మునగాల:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్లతో గెలుపొందిన సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణపవరం క్రాస్ రోడ్ లో బాణసంచాలు పేల్చుతూ స్వీట్లు పంచుకొని సంబరాలు చేయడం జరిగింది... ఈ సందర్భంగా మునగాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, కి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బడుగు బలహీన వర్గాలకు,కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రజలు నమ్ముతున్నారు..... రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీది విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, అమరగాని మట్టయ్య, కాలే సామిల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి జిలేపల్లి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సాయి, మునగాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు కొమ్ము ఈధారావు,చింతకాయల నాగరాజు, పాష,కోట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# ఆశ్రితస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమం

### బాల్యవివాహాలను నిరోధించాలి: ఎన్జీవో కవిత

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/నవంబర్ 14**




మిర్యాలగూడ మండలంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" " అశ్రీత స్వచ్ఛంధ సంస్థ "ఆధ్వర్యంలో నవంబర్ 14 సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బాల్య వివాహలకు వ్యతిరేకంగా 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా రూపొందించిన "బాల్య విముక్త భారత్ " పోస్టర్ ను హైస్కూల్ ప్రిన్సిపల్ విజయ కుమారి ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బాల్యా వివాహ "నిరోధక చట్టం 2006 " ప్రకారంగా 18 సంవత్సరాలు అమ్మాయికి, 21 సంవత్సరాలు అబ్బాయికి నిండ కుండా వివాహం చేసినట్లయితే చట్ట ప్రకారం 1లక్ష రూపాయల జరిమానా 2 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. అలాగే పెళ్ళికి సహకరించే పూజారి, పెళ్లి పెద్దలతో పాటుగా , క్యాటరర్లు, బ్యాండ్ బజావాలాస్, హాల్వాయి, ప్రింటర్లు విరందరూ కూడ నేరం కిందిక పరిగనింప బడతారన్నారు, బాల్య వివాహాలు జరగకుండ సంహకరించ వలసిన భాధ్యత సమాజం లో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అశ్రీత సంస్థ సామజిక కార్యకర్త %+%. కవిత తెలియచేసారు. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరా ,రజిత ,పార్వతి, సైదమ్మ ,ఉమారాణి, గీత, మాధవి ,నాగమణి ,నాగరాణి ,కళావతి, రేణుక ,సుకన్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఏఎస్పీ మౌనిక

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు శుద్ధిలో భాగంగా మండల కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్ లో గల మాంగల్య ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు మత్తు పదార్థాలతో విద్యార్థులు తప్పుదోవ పట్టడంతో వారి భవిష్యత్ కు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిపై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గంజాయి, మత్తు పదార్థాలు తాగితే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ తో విద్యార్థులు హద్దులు దాటుతున్నారని, దాని వలన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇలా కొనసాగితే సమాజానికి కలిగే చేటుతో పాటు మానసిక పురోగతి తగ్గుతాయన్నారు. సెల్ ఫోన్ అతిగా వాడటం వలన చెవి, కంటి సమస్యలతో పాటు మేడనొప్పి రానున్నాయన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే సత్ప్రవర్తనను అలవర్చుకొని, లక్ష్యం వైపు నడవాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే యువత జీవితం



అంధకారం అవుతుందని యువత సన్మార్గంలో నడిచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. చాప కింద నీరుల ప్రవహిస్తున్న డ్రగ్స్ మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కూమార్, ఎస్ఐ అజ్మీర రమేష్, ఎంఈవో నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 14**

ఆలగడప సెక్టార్ పరిధిలోని, ఆలగడప జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ,సీడీపీఓ మమత బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సీడీపీఓ రేఖల మమత మాట్లాడుతూ బాల,బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని,బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ,బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి బాలబాలికలు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు పొందాలని, న్యూట్రిషన్ ఫుడ్ గురించి, రక్తహీనత గురించి మాట్లాడటం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు– చట్టాలు అనే అంశం పైన వ్యాస రచన పోటీ నిర్వహించి,విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ %ా%. రాధిక , –కవిత, పాఠశాలలు అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్స్ మణెమ్మ, సైదాభి, అరుణ, పద్మ, సునిత,వనజ... తదితరులు పాల్గొన్నారు




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తో

### కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబరాలు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14**



మునగాల:జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మునగాల మండల పరిధిలోని కలకోవగ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పనస శంకర్, ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో కార్యకర్తలు భారీగా చేరి టపాసులు కాలుస్తూ, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పనస శంకర్ మాట్లాడుతూ, నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ ప్రజల గుండెల్లో మరోసారి చోటు సంపాదించింది. వచ్చే ఐదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు సేవలు అందిస్తుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పనస అంజయ్య, మాజీ వార్డుసభ్యులు బొడ్డుపల్లి శ్రీను,మునగలేటి నాగేష్, పనస సైదులు, చెవుల వెంకన్న, సోమపంగు రాములు, బచ్చలకూరి సత్యం, చిర్ర వీరబాబు,నిమ్మ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుపై హర్షం ప్రకటించిన బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయప్రధానకార్యదర్శి - పచ్చిపాల రామకృష్ణయాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14**

మునగాల:జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఈరోజు వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా తన విజయం సాధించిన వల్లాల నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ ఓటర్లకు బీ.సీ. విద్యార్థిసంఘంజాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అభినందనలు తెలిపారు, ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీలకతీతంగా జూబ్లీహిల్స్ లో పేదలకు సేవ చేసే యువనేత నవీన్ ను భారీ మెజార్టీతో గెలిపించటం శుభ పరిణామం అని నవీన్ అన్న గెలుపు జూబ్లీహిల్స్ అభి వృద్ధికి మలుపని ఆయన అన్నారు.



# లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సంబరాలు

### 60 మంది జాతీయ నాయకుల వేషాధారణతో వచ్చిన చిన్నారులు

### అభినందించి బహుమతులు అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 60 మంది చిన్నారులు శుక్రవారం జాతీయ నాయకుల వేషధారణతో అలరించారు .ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ దేవరకొండ వారు జాతీయ వేషధారణలో ఉన్న చిన్నారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా సెక్రటరీ లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ చాచా నెహ్రూ స్వాతంత్ర సామ్రాజ్యంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి వనం శ్రీనివాసులు, సీనియర్ లయన్స్ నీల బుచ్చయ్య, కర్నాటి గోవర్ధన్, చిలుకూరి కాశీనాథ్ , జైపాల్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చైర్పల్లి రాజేష్ రమ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బదిరుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాసరాబాద్ నందు గల అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు వారి చేతుల మీదుగా అందజేశారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి, తేజశ్రీ,పార్వతి హేమలత, స్వరూప, గీత, రజిత, కాంతమ్మ, భవాని,ఈశ్వర్, సరిత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా మన లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తూర్పుపల్లి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొండూరు ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారులు దేశ నాయకుల వేషధారణతో అలరించారని తెలిపారు .వారికి బహుమతులు కూడా అందజేశామని పేర్కొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేలకొండపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగ వారు కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేసి వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకున్నారు.ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణం అన్నారు. కేటీఆర్,హరీష్ రావు చేసిన తప్పుడు ప్రచారాలను జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పికొట్టారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్ళ,రైతులకు రుణమాఫీ, ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్,200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఖమ్మం జిల్లా కాంగ్రెస్



నాయకులు అవిశ్రాంతంగా పని చేశారని ఆయన చెప్పారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు ఖాయం అని ఆయన ధీమా వ్యక్తంచేశారు.నవీన్ యాదవ్ కు ఓట్లేసి గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల కు వారు కృతజ్ఞత తెలిపారు....

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం....

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో గత మూడు నెలల నుండి ప్రభుత్వ హాస్పిటల్ పని చేస్తున్న కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలిని హెల్త్ కమ్యూనిటీ కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మంగళ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినారు...కార్మికులను ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతు హాస్పిటల్ పని చేసే కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వాకపోవడ సిగ్గుచేటు అన్నారు రేవంత్ సర్కార్ ఏర్పడిన దగ్గర నుండి ప్రజా పాలనా అందిస్తాం అని గొప్పలు చెపుతూ ఖజానా కాళీ అంటూ ప్రభుత్వ హాస్పిటల్ పని చేస్తూ డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,వంటి విష జ్వరాల రోగులకు సేవలాందిస్తున్న కార్మికుల కు వేతనాలు చెల్లించకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.. ఇప్పటికైనా హాస్పిటల్ లో పని చేసే కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి వారికీ కనీస వేతనం 26000రూపాయలు చెల్లించాలని వాళ్ళందరిని పర్మినెంట్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమం లో పాలేరు ఏరియా నాయుకులు నామాల ఆజాద్ యూనియన్ నాయుకులు హీరోలాల్ సుజాత కమలమ్మ రంగమ్మ యశోద తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

## బాధిత కుటుంబానికి రూ.2,50,000/-ల కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు. ఆపధకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపిన గజ్జెలి నిరోషా కుటుంబ సభ్యులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు నేడు హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని నందనం గ్రామానికి చెందిన గజ్జెల్లి నిరోషా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ. 2,50,000 2లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి కాపీనీ గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం గజ్జెల్లి నిరోషా కుటుంబ సభ్యులకు కాపీనీ అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సంద ర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గజ్జెల్లి నిరోషా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.



# న్యూ కౌటిల్యాస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కరీమాబాదులోని న్యూ కౌటిల్యాస్ ఏ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రకీర్తి పాఠశాల ప్రిన్సిపల్ గా వెన్నెల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# రేపు జరిగే పద్మశాలీల కార్తీక మాస వన సమారాధన వేడుకలను విజయవంతం చేయాలి

## వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి కార్తీక మాస వనభోజనోత్సవ కార్యక్రమం చింతల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ కిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్ నందు గత ఏడు సంవత్సరాల నుండి జరుపుకుంటున్నాం గత సంవత్సరం మాదిరిన ఈ సంవత్సరం కూడా మొదలుగా గణపతి పూజా శివా పూజా కార్యక్రమం మార్కండేయు నీ పఠనం ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమం ముగించుకొని పలు సంస్కృతి కార్యక్రమాలు ముఖ్య అతిథులతో ప్రసంగాలు అతిథుల సన్మాన కార్యక్రమాలు ఉంటాయి కావున మన పద్మశాలి కుల బాంధవులు డాక్టర్స్ ,ప్రొఫెసర్. లాయర్లు .ఇంజనీర్స్,. పోలీసు అధికారులు ప్రభుత్వ అధికారులు , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వ్యాపారస్తులు చేనేత కార్మికులు,చేనేత సంఘాలు, కుల బంధువులు పెద్దలు సకుటుంబ సమేతంగా జిల్లా నలుమూలల నుంచి వేలాది మందిగా తరలి రావాలని పద్మశాలీల ఐక్యత చాటాలని సామూహికంగా నిర్వహించే పూజా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుచున్నాను మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటలకు దీపోత్సవం ముగుస్తుంది .ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, పట్టణ అధ్యక్షులు మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, సంఘ నాయకులు వంగరి సూర్యనారాయణ నందాల చందర్ బాబు బైరి శ్యామ్ మార్గం యెల్లయ్య,బాసాని శ్రీనివాస్,,కూచన క్రాంతి కుమార్, ఆడెపు వెంకటేష్, గోరంటల మనోహర్, కొంత సంగీత్, గుండు కామేశ్వర్,బైరి మురళీకృష్ణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహానీయ నాయకుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, నెహ్రూ గారి స్ఫూర్తి దాయక సేవలను స్మరించుకున్నారు. ఆయన పథం దేశనిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. నెహ్రూ జయంతి అదే సమయంలో దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నందున చిన్నారులందరికీ డాక్టర్ కావ్య గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత భవిష్యత్తు అయిన పిల్లలు విజ్ఞానంలో, సృజనాత్మకతలో ముందుకు సాగాలని, వారి కలలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి

## అదనపు డీసీపీ శ్రీనివాస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు అదనపు డీసీపీ(సి ఏ ఆర్) శ్రీనివాస్ అన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్,ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్, డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వాకథాన్ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అదనపు డీసీపీ(సి ఏ ఆర్) శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం జిల్లాలో వివిధ మాధ్యమాల ద్వారా బాల్య వివాహ నివారణ, బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ముఖ్యంగా ఆన్లైన్ లైంగిక వేధింపులకు గురికాకుండా అప్రమత్త చర్యలు చేపడుతున్నట్లు తెలియచేశారు.సైబర్ క్రైమ్ ఏసిపి గిరికుమార్ మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాలల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ ఛైర్పర్సన్ అనితా రెడ్డి, సిడిపివో విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, యాంటి




హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యామ్ సుందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ,డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పి సంతోష్, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శ్రీనివాసులు సునిత చైతన్య సుజాత విజయ్ రజిత,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# 40 డివిజన్ లోని కాలనీలలో మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో

## ఆటో ద్వారా ఫాగింగ్ కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నీరు నిల్వవున్న చోటనే దోమలు పుట్టుక వచ్చి ప్రజల్ని అనారోగ్యమునకు గురి చేస్తున్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు బొడ్రాయి, ఉర్సు తుమ్మల వాడ, ఉర్సు సీకేమ్ హాస్పిటల్,కొత్త కుమ్మరి వాడ, ముకుంద అపార్ట్మెంట్, ఉప్పరోణి కుంట,మంగలి వాడ డివిజన్ లోని ప్రాంతాలలో మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో ఆటో ద్వారా ఫాగింగ్ చేసే విధానాన్ని పరిశీలించినారు నీరు నిలిచి ఉండడం ఇంటిలోని అక్కరు రాని వస్తువులలో పేరుకుపోయిన నీటిని వెంటనే పారబోయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలను కోరినారు ప్రతి ఇంట చెత్తా చెదారాన్ని ఖాళీ ప్రదేశంలో వేయకుండా మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికీ సేకరిస్తున్న స్వచ్ఛ ఆటో వాహన దారునికి అప్పజెప్పాలని ఆయన కోరారు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతమ్ మలేరియా సిబ్బంది ఉన్నారు.



# వరంగల్ చౌరస్తాలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయోత్సవ ఘనంగా వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి వి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ చౌరస్తాలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ కొండా దంపతులు నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రచారానికి వంద మంది ముఖ్య నాయకులు వెళ్లి వెళ్లి ప్రచారం చేశారని అన్నారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కొండా దంపతుల అబిమానులు పెద్ద ఎత్తున వరంగల్ తూర్పు నియోజకవర్గం లో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు ఘనంగా చేసుకుంటున్నారని అన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుంబి మోగిస్తుందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్ల నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి అఖండ మెజార్టీ సాధించారని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ లు జారతి రమేష్ కత్తెర శాల వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాసాని శ్రీనివాస్, ఆకుతోట శిరీష్, భోగి సురేష్, పుష్కమల సుధాకర్, జారతి వెంకటేశ్వర్లు,



నాగపూరి సంజయ్, బెదుద వీరన్న, తొగర్ క్రాంతి, బత్తిని అఖిల్, రాందేవ్, గద్దమీది రాజేష్, పప్పు వేణు, అప్ప రవి , చందర్ మహిళా నాయకులు రాజమణి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కొండా దంపతుల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వాసవిక్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఖిలావరంగల్ మధ్యకోట లోని ఆర్యబాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 7వ తరగతి విద్యార్థిని ఎం. సస్యశ్రీ ప్రథమ బహుమతి గెలుచుకోగా ఎస్.జ్ఞానేశ్వర్, ఎండి.మహీరాలు ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకొని క్లబ్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ చేతుల మీదుగా బహుమతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పుల మల్లికార్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.నరేందర్, ఉపాధ్యాయులు బి.పూర్ణచందర్, పి.మనోజ్, టి.బిక్షపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# దూప దీపం అర్చనలు నోచుకోని దేవాలయాలకి నిత్య పూజలు

**ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ. శ్రీ చిన్న జీయర్ స్వామి వారి పిలుపు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం రోజున స్థానిక నర్సంపేట గ్రామం మండలం పరిధి శ్రీ కనకదుర్గ కాలనీ మహబాధ్ రోడ్ దుర్గా ఆలయం, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానూజ చిన జీయర్ స్వామి వారి మంగళ షాషనాలతో నర్సంపేట లోని కనకదుర్గ ఆలయంలో దుర్గా అమ్మవారికి నిత్య దూప దీప నైవేద్య నిమిత్తం ఆలయాల పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు.రాధాకృష్ణ వారి సారధ్యంలో వికాస తరంగిణి నర్సంపేట శాఖ కొ ఆర్డినేటర్స్ కార్యవర్గ సభ్యులు మహిళలు ప్రాంత ప్రజలు హాజరైనారు, భక్తితో ఆలయ దర్శనం నిత్య పూజాదికలు మూల వీరాట్టుకు జరిగాలని అధ్యక్షులు ఎంవీ. కృష్ణా రావు చెప్పారు కార్యదర్శి రంగనాధ స్వామి ఆలయానికి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసుకోవాలని నిధులు సమాకూరుతాయని క్యాన్సర్ పై కూడా అవగాహన కూడా కల్పించారు, కోశాధికారి. ఎం. రేణుక దుర్గా అమ్మవారి అష్టోత్తరము భక్తులచే చేయించారు, అక్కడి ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొని వర్షాలు బాగా వచ్చినపుడు ఆలయంలో నీరు రావడం అపుడు చాలా ఇబ్బంది గా ఉందని చెప్పారు కమిటీ ధర్మకర్త సభ్యులు సమావేశం ఎర్పాటు చేసుకొని అభివృద్ధి చేస్తమని వాగ్దాణం చేశారు, మీరు వచ్చి మమ్మల్ని చైతన్యం చేశారణి మన గుడి మన దేవుడి కి నిత్య దీపారాధని కి మా సేవలు ఉంటాయాని ఒక ట్రస్ట్




ఏర్పటు చేసుకుంటామణి మహిళలు చెప్పారు, ఆలయ నిర్మాణ బాధ్యులు చిలువేరు రమేష్ మాట్లాడుతూ ఆలయాల్లో నూతన శోభ కుగ్రామాల్లో దీప హారతి నిత్య పూజలు జరిగేలా మీరంతా ప్రేరణ కల్పించారని వికాస తరంగిణి సభ్యుల సేవలు కొనియాడారు, కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొని సుసంపన్నం చేశారు, వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ. కృష్ణ రావు పూజా సమాగ్రీ నిత్య దీపారాధనకు అంద జేశారు,దాస్యం.రంగనాధస్వామి ప్రార్ధన గీతాన్ని రేణుక, కల్పన అందరిచే చెప్పించారు, అర్చక స్వామి కి శాలువా పూజాసామాగ్రి అందీచారు, కార్యక్రమం లో కాలనీ వాసులు మరియు కె.అనిల్ కుమార్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ బాలల దినోత్సవం (జవహర్ లాల్ నెహ్రూ జయంతి) సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రిన్సిపాల్ గా ఆయేషా బేగం, ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ఉపాధ్యాయులుగా చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకుని వెళ్ళటంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఈ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల యొక్క నాయకత్వ లక్ష లక్షణాలను పెంపొందించడానికి, వారి యొక్క బాధ్యతలను తెలియజేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా కె అద్వైత కేతన, మునిబా, రిజ్వాన, ఎన్ విజయలక్ష్మి, ఏ మన్విత, ఎం రీతిక, ఆర్ భవిత శ్రీ, ఆర్ సహస్ర, ఎన్ స్నికిత శ్రీ, డి అక్షిత్, ఏ శివానంద్, కె సుశాంత్, పిఈటి గా ఎండి ఆయాన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ లో ప్రజా విజయం

**ప్రధాని మోదీ పాలనకు పట్టం. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇది ప్రజా విజయంప్రధాని మోదీ పాలనకు పట్టంరాహుల్ గాంధీది ఓటు చోరీ మోసం కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెప్పారు. వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ బీహార్‌లో బీజేపీ గెలుపు కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా, రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ మోసపూరిత మాటలు మాట్లాడినా బీహార్ ప్రజలు నిజాన్ని తెలుసుకుని బీజేపీకి పట్టం కట్టారని వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రగతి పాలనకు నిదర్శనమన్నారు. అంచనాలకు మించి భారీ మెజారిటీతో విజయబావుటా ఎగురవేసిందన్నారు. దేశాభివృద్ధిపైనే కాకుండా ప్రపంచ పటంలో భారత్ వికాసాన్ని మోదీ చాటుతున్నారన్నారు. ప్రజలు మరోసారి వికసిత్ భారత్‌కు సై అన్నారని పేర్కొన్నారు. ఓటు చోర్ అంటూ బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంత విషపూరిత ప్రచారం చేసినా అక్కడి ఓటర్లు ఆయన్ను కనీసం లెక్కలోకి తీసుకోలేదన్నారు. చాలాచోట్ల కాంగ్రెస్ నాయకులకు డిపాజిట్ కూడా దక్కలేదంటే కాంగ్రెస్ ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చన్నారు. పేదరాష్ట్రమైన బీహార్ రోడ్లు, కరెంట్, రైతులకు ఆర్థిక సాయం, మహిళలకు ప్రత్యేక పథకాలను అభివృద్ధి దిశగా మోదీ నడించారని, అందుకే ఈ విజయం దక్కిందని గంట పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎన్నిక ఏదైనా దేశమంతా బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఇదీ మోదీ మార్క్ బీహార్ విజయం ప్రధాన మోదీ మార్క్ విజయమని గంట రవికుమార్ పేర్కొన్నారు. ఆయన పనితీరుకు ఇదే ప్రత్యేక నిదర్శనమన్నారు. దేశ ప్రజలు మోదీతోనే ఉన్నారనే సంకేతాన్ని అందించారన్నారు. ఆ రాష్ట్రంలో కేంద్రం చేసిన అభివృద్ధే గెలుపునకు పునాది అన్నారు. ఎన్నికల పోల్స్‌ను పూర్తి విరుద్ధంగా బీజేపీ గెలిచిందంటే కేవలం మోదీ చర్యలే కారణమన్నారు.



# డంప్ యార్డ్ కు చేరే చెత్త పరిమాణం తగ్గించేలా చర్యలు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్ లతో సమావేశం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రామ్ పూర్ డంప్ యార్డ్ కు చేరే చెత్త పరిమాణం తగ్గించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ లు జవాన్ లతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛఆటో లకు రూట్ ఆప్టిమైజేషన్ చేసినందున జవాన్ లు సానిటరీ ఇన్స్పెక్టర్లు వారికి కేటాయించిన వార్డులలో గల గృహాల నుండి చెత్తను సేకరించి ఆటోలకు అందజేసేలా చూడాలని 95% కంటే ఎక్కువగా చెత్త సేకరణ కు సంబంధించి రోజు వారి ఎక్విటెన్స్ రిపోర్ట్ ఉండాలని, ప్రతి ఒక పారిశుధ్య సిబ్బందికి 300- 350 గృహాలను కేటాయించి వాటి నుండి చెత్త వచ్చే విధం గా చూడడం తో పాటు వారికి కేటాయించిన ఏరియా లో పెరిగిన పోదలను తొలగించాలని ప్రస్తుతం బయో కంపోస్ట్ యూనిట్లు వచ్చాయని బయో మిథనైజేషన్ ప్లాంట్ రాబోతుందని విండ్రో కాంపోస్ట్ యూనిట్లు ప్రారంభిస్తున్నామని అందువల్ల సోర్స్ సెగ్రిగేషన్ (తడి పొడి చెత్తను వేరు చేయడం) మొదలు పెట్టాలని, ప్రతి స్వచ్ఛ ఆటోకు వేరు గా తడి పొడి చెత్త ఛాంబర్ లు ఉండేలా చూడాలని ఈ ప్రక్రియను మొదటి ప్రయత్నం గా ప్రారంభించామని ఇందుకోసం తడి చెత్త సేకరణ కు వీలుగా 20 లీటర్ల సామర్థ్యం గల బిన్ ను ఆటో లో ఏర్పాటు చేయాలని నగరంలో వల్నరబుల్ గార్బేజ్




పాయింట్ లు లేకుండా ఉండాలంటే ఇందుకు సంబంధించిన కమర్షియల్, రెసిడెన్షియల్, హోటల్స్ బార్లు రెస్టారెంట్లు లకు సంబంధించిన కమర్షియల్ చెత్త సేకరణ చేయడంతో పాటు వాటికి ఛార్జీలు నిర్ణయించాలని ట్రేడ్ లైసెన్సుల కలెక్షన్ రెగ్యులర్ గా జరిగేలా విధంగా చూడాలని రాంపూర్ డంప్ యార్డుకు కు చేరే చెత్త పరిమాణం తగ్గించబడాలని చెత్త కంపోస్ట్ గా మారాలని, పొడి చెత్త రీసైకిల్ కావాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయి లో నిషేధించబడాలని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్ , గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ పాల డెయిరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ లో ఉన్న మిషనరీ, కోల్డ్ స్టోరేజ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీలో ప్రస్తుతం ఉన్న మిషనరీ పనితీరు, పాలు, పాల ఉత్పత్తుల గురించి విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం 15 వేల లీటర్ల కెపాసిటీతో డెయిరీ నడుస్తుందని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాల సేకరణ చేపడుతున్నామని, పదివేల లీటర్ల విజయ డెయిరీ పాలను మార్కెట్లో విక్రయిస్తున్నామని, 7500 లీటర్ల పాలను ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పెరుగు, పాల నాణ్యతకు సంబంధించిన తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీ ప్లాంట్ లో ఆధునిక టెక్నాలజీ తో నడిచే మిషనరీ కోసం నిధులు కేటాయించాలని డిడి శ్రవణ్ కుమార్ కలెక్టర్ ను కోరారు. డెయిరీ అభివృద్ధికి, నూతన మిషనరీ ఏర్పాటుకు విడతల వారీగా నిధులను కేటాయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డెయిరీ అధికారులు పాల్గొన్నారు.



# బాలలే దేశ భవిష్యత్‌బాలల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో శాంతి కపోతం ఎగురవేత

**బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేటి బాలలే దేశ భవిష్యత్ అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు, 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ , యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, మరియు ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్, డాన్ బాస్కో నవజీవన్ సమన్వయంతో కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బాల్యం అందమైనదని ఆ అనుభూతిని ప్రతి బాలుడికి బాలికకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉన్నదని, బాల్యదశ నుండే సత్ ప్రవర్తన, మానవతా విలువలు పెంపొందించి సన్మార్గంలో నడిపిస్తే బాలల దేశ భవిష్యత్ కు పునాది పడుతుందని అన్నారు. బాలల హక్కులకు భంగం కలుగకుండా, లింగ వివక్షత లేకుండా చూడాల్సిన అవసరం ప్రతి వ్యక్తిపై , కుటుంబం వ్యవస్థపై ఆధారపడి ఉందని, ఆ దిశగా కృషి చేస్తే నేటి బాలలను రేపటి ఆదర్శ సమాజ నిర్మాతలుగ తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్ట్ పరిధి అంగన్వాడీ ప్రీ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాన్ని చూసి పిల్లలను అభినందించి వారికి బహుమతులు ప్రదానోత్సవం చేసి, శాంతి కపోతం,బెలూన్లు ఎగురవేసారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ 14 నవంబర్ నుండి 20 వరకు వారాంతపు కార్యక్రమాలు, బాలల సంరక్షణ కేంద్ర బాల బాలికలకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వం, సింగింగ్, డాన్సింగ్ లాంటి పోటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ సందసాని రాజేంద్ర ప్రసాద్, మాజీ ఛైర్పర్సన్ అనితా రెడ్డి, సిడిపివో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్



ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ ఇక్తెదార్ అహ్మద్, డెమో అశోక్ రెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, డాన్ బాస్కో నవజీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి సంతోష్ కుమార్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం మౌనిక, శ్రీనివాసులు, సునిత, చైతన్య, సుజాత, విజయ్ కుమార్ సీత, శివ ప్రసాద్,చైల్డ్ లైన్ రజిత, హరీష్, రమేష్, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జాప్యానికి నిరసనగా జేఏసీ ఆధ్వర్యంలో దర్మపోరాట దీక్షలు

**రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ లభిస్తుంది**
**కొండ దేవయ్య కన్వీనర్ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ. గౌరవ అధ్యక్షులు**
**రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జరుగుచున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తు వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ముందున రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ అర్.కృష్ణయ్య పిలుపు మేరకు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్,మహాత్మా జ్యోతిభా పులే గార్లకు ముందుగా పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించి ఉదయం 10గంటల నుండి 2 గంటల వరకు బీసీల దర్మపోరాట దీక్షలను చేపట్టారు దీక్షల్లో పాల్గొన్న బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య మాట్లాడుతూ తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు రాజ్యా చట్టబద్ధంగా శాస్త్రీయంగా అమలు చేయాలని, రిజర్వేషన్లు అమలయ్యకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని,పార్టీ పర రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలన్న ఆలోచన విరమించుకోవాలని కోర్టుల్లో కేంద్రంలో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాలని కొండ దేవయ్య అన్నారు.ఉభయసభల్లో స్థానిక ఎన్నికలకు సంబంధించిన విద్య, ఉపాధి ఉద్యోగాలల్లో రిజర్వేషన్లకు చెందిన రెండు బీసీ బిల్లులు బిల్ నెంబర్ 3 మరియు బిల్ నెంబర్ 4 లను మార్చ్ 27 న అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు సుమారు 8 మాసాలు గడుస్తున్నపటికి బిల్లులు ఆమోదించక పెండింగ్లో ఉంచడం చాల బాధాకరమని దేవయ్య అన్నారు. పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, డిసెంబర్ 1 న ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి చెందిన ఇరుపార్టీల జాతీయ ఎంపీలు 16 మంది,ఇతర రాజ్యసభ సభ్యులు ఉభయ సభల్లో ప్రశ్నించాలని,ఉభయ సభలను స్తంభింపజేయాలని, అవసరమైతే బీసీ జేఏసీ నేతలతో, అఖిలపక్షంతో ఢిల్లీని దిగ్బ ందించైన రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం బీసీ హక్కులకై,బీసీల వాటా - కోటా కొరకు,బీసీల ఆత్మ గౌరవం కొరకు చేస్తున్న పోరాటమని, రిజర్వేషన్లు సాధిం చేంత వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలా జయశంకర్ సార్ స్పూర్తితో ఉద్యమము కొనసాగిస్తూనే ఉంటామనీ నరేందర్ అన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధనకై నేడు చేపట్టిన బీసీల దర్మపోరాట దీక్షల్లో బీసీ సంఘాల నేతలు, జేఏసి నేతలు అఖిల పక్షం నేతలు తుపుకారి సత్తయ్య, ఇల్లం దుల వెంకటేష్,రంగు రామాగౌడ్,నేరెళ్ళ అనిల్ గౌడ్,కూరగాయల మల్లేశం కూరగా యల కొమురయ్య మారం కుమార్,కొండ కనుకయ్య లింగంపల్లి దేవయ్య నేరెళ్ల నర్సయ్య,వాసం మల్లేష్ యాదవ్,ఉయ్యాల భూమయ్య గౌడ్,కనపర్తి సుధాకర్ జాప





ప్రసంగి చేను హేలపతి బుర్ర దశ గౌడ్,ముద్రాకోల నర్సయ్య గణేష్ నగేష్ లింబాద్రీ,మ్యాణ రాజేష్ శ్రీధర్ కుంభం రవీందర్ కనపర్తి హనుమాన్లు ఒన్నారపు దేవయ్య,దండ్ల జంపయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ రాష్ట్రంలో బిజెపి కూటమి ఘనవిజయం

**సంబరాల్లో లింగంపేట్ మండల్ కార్యకర్తలు.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డిప్రతినిధి (లింగంపేట్)

బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి కూటమి ఎన్ డి ఏ ఘనమైన విజయాన్ని సాధించింది బిజెపి పార్టీ మ్యాజిక్ ఫిగర్ ని కూడా సాధించింది.ఇప్పుడు దేశంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది 243 స్థానాల్లో ఎన్ డి ఏ కూటమి 207 పైచిలుకు స్థానాల్లో లిడ్ లో ఉంటే దానిలోబీజేపీ95, జేడీ యూ 83ఎల్ జె పి 23 స్థానాల్లో మెజార్టీ కనపరుస్తుంది .కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు స్థానాల్లో మెజార్టీ కనపరుస్తుంది. పట్టుమని 5స్థానాల్లో కూడా నెగ్గలేనటువంటి పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ దిగజారింది అని అంటే దేశంలో ప్రజల్లో సముచిత స్థానాన్ని నమ్మకాన్ని కోల్పోయినట్లే అనిరానున్న ఎన్నికలలో కర్ణాటక మరియు తెలంగాణలో కూడా ఈ విధమైనటువంటి ఫలితమే రానుంది అని చెప్పి లింగంపేట బిజెపి మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సని దత్త రాములు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు దుర్శెట్టి రవి, పట్టణ అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వడ్ల ఎల్లేశం, ఆర్మీ శంకర్, దాసరి అనిల్, శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు రాజారామ్ తల్వార్ సాయిలు, బొల్లు గణేష్, పోచయ్య,మహేష్, భీమయ్య, శ్రీకాంత్, రాకేష్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సంగోజివాడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి (తాడ్వాయి).

తాడ్వాయి మండలం సంగోజి వాడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం మరియు ఉన్నత అధికారుల ఆదేశానుసారం తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది ఈ సమావేశంలో పూర్వ విద్యార్థి వి బలవంత రావు ఎంఏ బీఈడీ జూనియర్ లెక్చరర్( తెలుగు) దాతృత్వంలో పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు మరియు నోటుబుక్కులు పెన్నులు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారికి ఘనంగా సన్మానం జరిగింది ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కళ్యాణి ముఖ్య అతిథిగా విచ్చేయగా వారికి కూడా ఘన సన్మానం జరిగింది అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు యశోద కూడా సమావేశంలో పాల్గొన్నారు తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా పలువురు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తము చేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయ ప్రసాద్ జమీల్ అహ్మద్, రమా కుమారి పాల్గొనగా విద్యార్థులకు తీపి పంపకంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# సంబరాల్లో నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:ది

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజార్టీతో గెలుపొందినందుకు జూబ్లీహిల్స్ ఓటర్లందరికి కష్టపడ్డ నాయకులు కార్యకర్తలు అందరికీ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేయడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ నాగిరెడ్డిపేట్ మండల శాఖ కాంగ్రెస్ నాయకుల తరఫున ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కి నవీన్ యాదవ్ కి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ సాబ్, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, జీవరత్నం ,కిష్టాపూర్ మరియు నాగిరెడ్డిపేట్ మండల విలేజ్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు మరోసారి టిఆర్ఎస్కు బుద్ధి చెప్పిన ప్రజలు ప్రజాపాలనంటే కాంగ్రెస్ పార్టీ అని నిరూపించినారు జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రతి ఒక్క ఓటర్లకు మీకు ఎల్లప్పుడూ మేము రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.



# నవీన్ యాదవ్ గెలుపు నేపథ్యంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో

**బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.**

నీలగిరివార్త దిఎల్లారెడ్డిప్రతినిధి

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎల్లారెడ్డి గౌరవ శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవాన్ని నిర్వహించారు.ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్‌లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మరియు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పటాకులు మోగిస్తూ, ఉత్సాహభరితంగా ఈ విజయాన్ని జరుపుకున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో వచ్చిన ఈ విజయంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది నూతన స్పూర్తినిస్తుందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.




# రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లె లో జరిగిన గుడిసె వారి మరియు మొగిలి వారి రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు రాజిరెడ్డి గుడిసె శంకర్ సతీష్ రెడ్డి సాయిగౌడ్ శంకర్ శ్రీనివాస్ బాలకిషన్ శ్రీనివాస్ అనిల్ తిరుపతి వినోద్ రమేష్ మనోజ్ కిషన్ మొగిలి శ్రీకాంత్ మొగిలి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ రాష్ట్రంలో బిజెపి ఘనవిజయం

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:

బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి కూటమి ఎన్డిఏ ఘనమైన విజయాన్ని సాధించింది బిజెపి పార్టీ మ్యాజిక్ ఫిగర్ ని కూడా సాధించింది.ఇప్పుడు దేశంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది 243 స్థానాల్లో ఎన్ డి ఏ కూటమి 207 పైచిలుకు స్థానాల్లో లిడ్ లో ఉంటే దానిలో బీజేపీ95, జేడీ యూ 83,ఎల్ జె పి 23 స్థానాల్లో మెజార్టీ కనపరుస్తుంది .కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు స్థానాల్లో మెజార్టీ కనపరుస్తుంది. పట్టుమని 5స్థానాల్లో కూడా నెగ్గలేనటువంటి పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ దిగజారింది అని అంటే దేశంలో ప్రజల్లో సముచిత స్థానాన్ని నమ్మకాన్ని కోల్పోయినట్లే అని రానున్న ఎన్నికలలో కర్ణాటక మరియు తెలంగాణలో కూడా ఈ విధమైనటువంటి ఫలితమే రానుంది అని చెప్పి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకిషన్,బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేష్, మండల అద్యక్షులు నర్సింలు, మాజీ ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, మండల ఉపాధ్యక్షులు రాములు, కాశీనాథ్ మాజీ పట్టణ అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శులు శంకర్, అశోక్, పద్మశ్రీను,శివ, ఎస్టి మోర్చ రాజు, అల్లంపండరి, జే శివ, గంగన్న, బాలరాజు , గజనంద్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం మైనార్టీ విభాగం ఎన్నిక

**మైనార్టీ హక్కుల కోసం అంబేద్కర్ యువజన సంఘం**
**నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ శామీముద్దిన్, ఉపాధ్యక్షులుగా హైమద్ బిన్ అలీ,మహమ్మద్ అబ్దుల్,షఫీదుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఓసిదిద్దీన్ ఖాన్, కార్యదర్శులుగా సాజిత్, చంద్ పాషా, కోశాధికారిగా మహమ్మద్ అలీముద్దీన్, జావిద్ పాషా మహమ్మద్ సలీం, ఎండి రిజ్వాన్, ఎండి బాబా కార్యవర్గ సభ్యులుగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం బడుగు బలహీన వర్గాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల కోసం నిరంతర ఉద్యమం చేపడుతున్నామని తమ హక్కులు వచ్చేంతవరకు ప్రభుత్వం మెడలు వంచి తెచ్చే వరకు కొట్లాడుతుందని సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా నూతనంగా ఎన్నుకున్నటువంటి మైనార్టీ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా నూతన మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ శామీయుద్దిన్ మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం మైనార్టీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చెర్మన్గజ్జల ఆనంద్ రావు,రాష్ట్ర దళిత సీనియర్ నాయకులుగొర్రె రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిలుమానాలా నారాయణమైసని మనోహర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులుకొండ్రా స్వరూపజిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య జిల్లా సీనియర్ నాయకులుమామిడి పల్లి కృష్ణజిల్లా అధికార ప్రతినిధిగడ్డం నాగరాజు,సీనియర్ నాయకులు,మారపల్లి నర్సయ్య గారుతదితరులు పాలొగొన్నారు,,



# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ "నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలు మొబైల్ ఫోన్ల ద్వారా సమయం వృథా చేయకూడదు. దురలవాట్లకు దూరంగా ఉండాలి. మంచి నైతిక విలువలు నేర్చుకొని, తల్లిదండ్రులు, గురువులు, దేశం పట్ల గౌరవంతో ఉండాలి" అని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్ శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ అంజయ్య అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త
వేములవాడ ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరియు జూబ్లీహిల్స్ నుండి విజయం సాధించిన నవీన్ యాదవ్ ను కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేసారు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేతలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.





# మార్కండేయనగర్ అనుపురం లో అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ డే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వేములవాడ పట్టణం లోని మార్కండేయ నగర్ కాలని మరియు వేములవాడ అర్బన్ అనుపురం లో అంగన్వాడీ సెంటర్ లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు నవంబర్ 14 నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం పిల్లలు టీచర్ గా ఆయాలు గా కార్యక్రమం నిర్వంచినారు స్వీట్లు పంచుకున్నారు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించి వేడుకలు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే జ్యోతి విమల ఉజ్వల పిల్లల తల్లి దండ్రులు ఏఎన్ఎం ఆశ వర్కర్లు మహిళలు ఆయా జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# యశోద లో ప్రోస్టేట్ గ్రంధి వాపునకు ఆధునిక చికిత్స

యశోద హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

పురుషుల్లో వయస్సు పెరిగేకొద్దీ ప్రోస్టేట్ గ్రంధి పెరగడం ఒక సాధారణ సమస్యగా మారిందనీ,ప్రోస్టేట్ గ్రంధి సమస్యలపై సోమాజిగూడ యశోద ఆసుపత్రి ప్రముఖ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే మాట్లాడారు. నగరంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,ఈ పరిస్థితిని వైద్యపరంగా బెనైన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లేసియా (బి పి ఎచ్) అని పిలుస్తారని తెలిపారు. ఇది క్యాన్సర్ కాకపోయినా, మూత్రం రావడంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. ప్రోస్టేట్ ఎందుకు పెరుగుతుంది అంటే వయస్సుతో హార్మోన్ మార్పుల కారణంగా, ముఖ్యంగా డైహైడ్రో టెస్టోస్టెరాన్ ప్రభావంతో ప్రోస్టేట్ కణాలు పెరుగుతాయని, ఇది సహజ ప్రక్రియ అయినప్పటికీ కొందరికి అధికంగా పెరిగి సమస్యలు కలిగిస్తుందని వివరించారు.

మూత్ర ప్రవాహం నెమ్మదిగా రావడం, ఆగి ఆగి రావడం, పూర్తిగా వెళ్ళలేదనే భావన, రాత్రిళ్లు పలుమార్లు మూత్రం కావడం, అకస్మాత్తుగా మూత్రం రావడం, ఆపుకోలేక పోవడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.ప్రారంభ దశల్లో మందులు ఉపయోగించి ఉపశమనం పొందవచ్చని, మందులు పని చేయని రోగులకు ఆధునిక చికిత్సలు అవసరం అవుతాయని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టి యు ఆర్ పి పద్ధతిలో ఎలక్ట్రిక్ కరెంట్‌తో అదనపు ప్రోస్టేట్ కణజాలాన్ని తొలగించడం, లేజర్ ట్రీట్మెంట్ ద్వారా తొలిగించడం జరుగుతుందనీ ,దీని వల్ల దుష్ప్రభావాలు ఉండవచ్చని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆధునిక రెజుమ్ స్టీమ్ పద్ధతి లో ప్రోస్టేట్‌లోకి ఆవిరిని పంపి అదనపు కణజాలాన్ని కరిగిస్తారనీ, మరొక పద్ధతి యూరోలిఫ్ట్ దీనిలో ప్రోస్టేట్ గోడలను చిన్న మెటల్ క్లిప్స్‌తో లాగడం ద్వారా మూత్రం వెళ్లే దారిని తెరుస్తారని, దీనిద్వారా తక్షణ ఫలితం ఉంటుందని తెలిపారు.ఇవి అత్యుత్తమ ఫలితాలు ఇస్తున్న ఆధునిక పద్ధతులు అని దీనివల్ల రక్తస్రావం చాలా తక్కువ ,త్వరితగతిన కోలుకుంటారని, అదే రోజు డిశ్చార్జ్ కావచ్చని తెలిపారు. ఈ సమావేశం లో యశోద ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లె లో జరిగిన గుడిసె వారి మరియు మొగిలి వారి రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు రాజిరెడ్డి గుడిసె శంకర్ సతీష్ రెడ్డి సాయిగౌడ్ శంకర్ శ్రీనివాస్ బాలకిషన్ శ్రీనివాస్ అనిల్ తిరుపతి వినోద్ రమేష్ మనోజ్ కిషన్ మొగిలి శ్రీకాంత్ మొగిలి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాణి విద్యాలయం ఉజ్వల స్కై స్కూల్ లలో బాలల దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం స్కై మరియు ఉజ్వల స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు విద్యార్థులు టీచర్ల మంచి వేషధారణలతో స్కూలుకు హాజరై ఒక్కరోజు టీచర్ విధులు నిర్వహించారు అనంతరం పిల్లల కోసం వినోదాత్మక వంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు ఉజ్వల భవిష్యత్తు కై ప్రతి పిల్లలు సురక్షితమైన ప్రేమతో నిండిన వాతావరణంలో పెరిగేలా చూడాలి అని తెలిపారు ఉపాధ్యాయులు.జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం గురించి పిల్లలకు వివరించారు బాలల దినోత్సవాన్ని ప్రతి ఏడాది నవంబర్ 14న జరుపుతారు. నెహ్రూ పిల్లలపై చూపించిన ప్రేమ, వారి విద్యపై ఆయనకున్న ముందు చూపుని గుర్తు చేస్తూ దీనిని నిర్వహిస్తారు చరిత్ర ప్రాముఖ్యతలు ఇవే.. నవంబర్ 14వ తేదీనే ఎందుకు జరుపుతారు అంటే పిల్లల మనస్తత్వాన్ని గౌరవిస్తూ పిల్లల హక్కులైన విద్య శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నారు. స్వతంత్ర భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయ ంతిని సూచిస్తుంది. 'చాచా నెహ్రూ' పిల్లల పట్ల చూపించిన అభిమానం ఆదరణకు గుర్తుగా బాలల విద్య శ్రేయస్సుకోసం దీనిని జరుపుతారు భారత ప్రభుత్వం నవంబర్ 14ని బాలల దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది అయితే బాలల దినోత్సవాన్ని పిల్లల పట్ల నెహ్రూకి ఉన్న అభిమానానికి నివాళిగా నెహ్రూ పుట్టినరోజున దీనిని జరుపుకోవాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది జవహర్ లాల్ నెహ్రూ 1889లో అలహాబాద్ (ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్)లో జన్మించిన పండిట్ నెహ్రూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. తరువాత 1947లో స్వాతంత్రం వచ్చిన తరువాత దేశానికి మొదటి ప్రధానమంత్రి అయ్యారు. ఆయన తన రాజకీయపరమైన సహకారాలు అందించి గొప్ప నాయ కుడిగా నిలిచారు. దేశ పురోగతి ఆ దేశంలోని యువత భుజాలపై ఆధారపడి ఉంటుందని నమ్మేవారు బాలల దినో త్వవం పిల్లలపై ప్రేమ సంరక్షణ అభివృ ద్ధికి అవకాశాలు ఇవ్వడంతో పాటు బాలల హక్కులు విద్య, సమానత్వం, దురి ్వనియోగం, బాల కార్మికుల నుంచి రక్షణ వంటి ముఖ్యమైన సమస్యలను కూడా ఇది దీనిలో భాగంగా పిల్లలు చదువు కోవడానికి, వారిలోని క్రియేటివిటీని ప్రోత్సహించడానికి, వారు అభివృద్ధి చెందడానికి అవసరమైన, సురక్షితమైన సహాయక వాతావరణాన్ని ఇవ్వడంపై అవగాహన సదస్సులు నిర్వహించేవారు అని తెలిపారు వాణి విద్యాలయం స్కూల్లో డీఈవోగా ఎంఈఓగా పిల్లలు టీచర్ పిఈటీ గా పిల్లలు స్కూల్లో నిర్వహించారు కార్యక్రమాలు నిర్వహించారు మరియు బహుమతులు తీసుకున్నారు ఈ కార్యక్ర మంలో ఉజ్వల స్కూల్. కరస్పాండెంట్ వి.అరుణాద్రి.



డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు వాణి విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంత్ రెడ్డి మరియు డైరెక్టర్ పిల్లి మహేష్ మరియు స్కై స్కూల్ లో కరస్పాండెంట్ మహేష్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల మైదానంలో విద్యార్థులంతా కలిసి కేక్ కట్ చేయగా, అనంతరం 'హ్యాపీ చిల్డ్రన్స్ డే' పిక్టోగారాన్ని అందంగా రూపొందించి ఆకర్షణీయంగా నిలిచారు.ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో పిల్లల పాత్ర ఎంతో కీలకమని విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యంగా ఎస్సే రైటింగ్ చిత్రలేఖన పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ బహుమతులు అందజేసి అభినందించారు.పిల్లల్లో స్ఫూర్తి, ఉల్లాసం సృజనాత్మకత పెంపొందించడంలో స్వీయ రచన, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి కిషన్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయోత్సవ సంబరాలు

అల్ఫోర్స్ ..నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

నేడు వెల్లడించిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని మరియు పలు రంగాలలో అభివృద్ధి సాధించడం చాలా గొప్ప విషయమని ప్రధానంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కలుగుతుందని తెలిపారు. ప్రతిసాత్మకంగా నిర్వహించినటువంటి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గొప్ప నిదర్శనమని మరియు వారి చేస్తున్న కృషికి ప్రతీక అని వారు తెలియజేశారు.ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తూ కార్యకర్తల్లో భరోసా కల్పిస్తూ అన్ని రంగాలలో ఘనవిజయం వైపు ప్రజా ప్రభుత్వం పయనిస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు సమిష్టి కృషితో విజయం సాధించడంజరిగినదనిఅభిప్రాయపడ్డారు. విజయం రానున్న రోజుల్లో నిర్వహించేటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం విజయం సాధించడానికి ఒక మెట్టుగా గెలుపు కారణం అని హర్షం వ్యక్తం చేశారు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదే విజయం పరంపరను కొనసాగి స్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చేయూతనిస్తుందని చెప్పారు. శాసనసభ్యులకు శాసనమండల సభ్యులకు పలు కార్పొరేషన్ల చైర్మన్లకు ప్రధానంగా కార్యకర్తలు అందరికీ పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కీం ఫహాద్, గుర్రం వాసు గౌడ్, తాళ్లపల్లి శ్రీకాంత్, అజీమ్, మాదుగుల ప్రవీణ్, అఖిలేష్ గౌడ్, రాహుల్ గౌడ్, ఆశిష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అనిల్, మాజీ ఏఐసీసీమెంబర్ ఆనంద్ యాదవ్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిశెట్టి రాజేష్ గౌడ్, పి డి ఎస్ యురాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల మల్లేశం, అన్ని కాంగ్రెస్ అనుబంధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం ముందు సంబరాలు

వేములవాడ పట్టణంలో స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ నేతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారం దిశగా వెళ్తున్న సందర్భంగా పటాకులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు మరియు వేములవాడ పట్టణంలో రాజన్న దేవాలయం ముందు సంబరాలు చేసుకుంటూ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ నేతలు ప్రతాప రామక్రిష్ణ మరియు వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ రేగుల దేవేందర్ బీజేపీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అనిల్ బండారి అనంతపూర్

అన్ని దానాల్లో కెల్ల అన్నదానం

మిన్న1666 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1666 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా యెనుగంటి లక్ష్మణ్ పద్మ మరియు చిరంజీవి. సాయికిరణ్ గార్లు లిశాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వర రావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయి చంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్క పూటనైనా పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహ కులు మధు మహేష్ కోరారు. డాక్టర్ అనిల్ బండారి మాట్లాడుతూ, మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఎంతోమంది పేదల, అన్నార్తుల ఆకలి తీరుస్తుందని ఇంతమంచి బృహత్తర కార్యక్రమానికి సహకారం అంది స్తున్న దాతలను ముందుగా అభిన ందిం చాలని, అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని, అలాగే సేవాకార్యక్రమంలో పాల్గొంటున్న సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ బం డారితో పాటు ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొద్యాల వేణు ప్రతాప నటరాజు సగ్గ రాహుల్ యెనుగంటి లక్ష్మణ్ పాల్గొన్నారు



# వేములవాడలో సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని సరస్వతి శిశు మందిర్ లో బాలల దినోత్సవాన్ని ఆనందోల్లాసాలతో నిర్వహిం చారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆయన జీవితం, సేవలు, పిల్లలపై చూపిన ప్రేమ గురించి విద్యార్థులకు వివరించి స్ఫూర్తి నింపారు. అనంతరం నెహ్రూ జయంతి పురస్కరించుకొని వేడు కలను మరింత ప్రత్యేకంగా మార్చారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి వివిధ విభాగాల్లో విధులు నిర్వహి ంచడం కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది. వేదికపై విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు చక్కటి సందేశాన్ని అందించగా, చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం, సృజనాత్మకత ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాతాజీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# కిడ్స్ విత్ ఖాకి - ఎల్లారెడ్డి విద్యార్థుల పాల్గొనడం

నీలగిరివార్త దిఎల్లారెడ్డి ప్రతినిధి



కిడ్స్ విత్ ఖాకి కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మార్గదర్శకత్వంలో పలు పాఠశాలల విద్యార్థులకు పోలీసులు రోజు వారీగా నిర్వహించే ముఖ్య విధులపై అవగాహన కల్పించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు, 100 డయల్ స్పందన, వివిధ రకాల కేసుల పరిశీలన వంటి అంశాలను ఎస్పీ గారు విద్యార్థులకు వివరించారు.ఎల్లారెడ్డి పట్టణంలోని జీవధాన్ హైస్కూల్‌కు చెందిన పదిమంది విద్యార్థులను ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి తీసుకువెళ్లి పాల్గొనపరిచారు.బాలల దినోత్సవం సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పిల్లలు దేశ భవితవ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి భద్రత మరియు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.తదనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేష్ విద్యార్థులకు ఫిర్యాదుల స్వీకరణ, 100 డయల్ కాల్ రిసీవ్ విధానం, పోలీసులు సంఘటనలపై ఎలా స్పందిస్తారన్న విషయాలను చూపించి అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రదర్శించారు. పోలీసుల విధుల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై-2 సుబ్రమణ్యం చారి, పోలీసు సిబ్బంది మరియు జీవధాన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవలు ప్రారంభం

**కొవ్వూరునీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : పుస్తక పఠనం వార్తాపత్రికలు చదవడం వలన విజ్ఞానవంతులు అవుతారని మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. కొవ్వూరు పట్టణంలో గల ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయాధికారి కె. సుగుణ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి గాంధీ విగ్రహానికి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవములను ప్రారంభించడం జరిగినది. భావన రత్నకుమారి మాట్లాడుతూ బాలబాలికలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు, విజ్ఞాన భాండాగారాలు, పుస్తకముల గని, జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి విద్యార్థినీ విద్యార్థులు అందరూ గ్రంథాలయాలని ఉపయోగించుకోవాలని తెలియజేసినారు. 11వ వార్డు కౌన్సిలర్ తోట ఉదయ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటే చిన్నతనం నుండి గ్రంథాలయాలను సందర్శించడం వలన జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలియజేశారు. అనంతరం జూనియర్స్ సీనియర్స్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సందేశాత్మక కథలు చెప్పటం పోటీ నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో న్యాయ నిర్ణయాతగా గోవర్ధనం శ్రీనివాసమూర్తి (విశ్రాంత ) సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు న్యాయం నిర్ణయతగా వ్యవహరించారు. ఈ పోటీలలో సుమారు 60 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ముద్రగడ పద్మనాభం ని కలిసిన వైసిపి నాయకులు

**జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే ప్రజలకు న్యాయం**

**-సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల ముందుకు ముద్రగడ పద్మనాభం**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి -ముద్రగడను మర్యాద పూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తోట రామకృష్ణ తోట రామకృష్ణ మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. కార్యకర్తలు ప్రధాన భూమికగా పనిచేసి పార్టీని బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు మాజీ శాసనసభ్యులు ఇంచార్జ్ ఇంచార్జ్ తలారి వెంకట్రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ శుక్రవారం కిర్లంపూడిలోని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్వగృహంలో ముద్రగడ పద్మనాభం, ఆయన తనయులు ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం నాయకులతో ముచ్చటిస్తూ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరించడం కూటమి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమని, దీనికి సంబంధించి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి స్వచ్ఛందమైన సంఘీభావం తోడైందని చెప్పారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దుశ్చర్యకు పాల్పడిందని ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పటిష్టతతో ప్రజల్లో మమేకమైందన్నారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయినప్పుడే ప్రజలకు న్యాయం దక్కుతుందని, సంక్షేమ పాలన సాగుతుందని ప్రజలు ఎదురు చూస్తు న్నారన్నారని మాజీ మంత్రి వేణు అన్నారు. ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజల ముందుకు రెట్టింపు ఉత్సాహంతో వస్తున్నారని జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చెప్పారు. కల్లబొల్లి మాటలతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలు ఇప్పటికే గుర్తించారని, వైయస్ జగన్మోహన్ రెడ్డిని సాగించిన సంక్షేమ పాలన గురించి నెమరు వేసుకుంటూ తాము ఏమి కోల్పోయామో అనేది ప్రజలు అర్థం చేసుకుంటూ.. తర్కంలో పడ్డారని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, స్థానిక సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



# పాస్టర్ విలియమ్స్ కి రక్షణ కల్పించాలి గ్రామ ప్రజలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు తాళ్లపూడి మండలం పోచవరం రాగోలపల్లి, తుపాకుల గూడెం గ్రామ ప్రజలు శుక్రవారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కి పాస్టర్ జి విలియమ్స్ ని రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని రాజకీయ పార్టీ నాయకులు ఇబ్బంది పెడుతున్నారని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. శాసనసభ్యులతో గ్రామస్తులు మాట్లాడుతూ మా ప్రాంత పాస్టర్ జి విలియమ్స్ వారి కుమారుడు మనష్షేబాబు కులాలకు మతాలకు అతీతంగా రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 లో భాగంగ అనేకమందికి మా గ్రామ ప్రజలకు ఎఫ్రాయిముగ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు చేస్తున్నారని కొవ్వూరు గవర్నమెంట్ హాస్పిటల్ 16 ఆక్సిజన్ సిలిండర్ తాళ్లపూడి అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు ఏసీలను అందజేశారని కొవ్వూరు పట్టణంలో క్రిస్టియన్ పేటలో ఇల్లు కాలిపోయి నిర్వసులైన వారికి ఆర్థిక సాయం అందించారని మా గ్రామంలో కొంతమంది వ్యక్తులు గత కొంతకాలంగా ఒక సామాన్యమైన పాస్టర్ ను టార్గెట్ చేస్తూ రాజకీయాలు ప్రయోజనాలు కోసం చాలా ఇబ్బంది పెడుతున్నారని కొండ భూమిని భూస్వాములు ఆక్రమించుకుని పాస్టర్ చేస్తున్న వంటి మంచి కార్యక్రమాలను వక్రీకరిస్తూ ప్రజలను అన్య మత ప్రచారం చేస్తున్నారని భూములను లాక్కున్నారని కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని సంఘసంస్కర్త, అన్నదానం వస్త్ర దానం విద్యాదానం చేస్తున్న పాస్టర్ విలియమ్స్ కి రక్షణ కల్పించాలని శాసనసభ్యులకు గ్రామస్తులు తెలియపరిచారు.




# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు:కొవ్వూరు అంగన్వాడి సెంటర్లను ప్రీస్కూల్ పిల్లలతో బలోపేతానికి తక్షణం చర్యలు తీసుకోవాలి అంగన్వాడీ సెంటర్లు ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కొవ్వూరు ప్రాజెక్ట్ కమిటీ డిమాండ్. శుక్రవారం అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లబ్ధిదారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సచివాలయంలో వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయం మేరకు కొవ్వూరు పట్టణం మండలంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ గ్రామ సచివాలయాల్లో వినతి పత్రాలు అందించారు ఈ సందర్భంగా గ్రామప్రాజెక్ట్ జనరల్ సెక్రెటరీ సి హెచ్ మాణిక్యమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీ స్కూల్ పిల్లలను బలేపేతం చేయాలని మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్లో ఉండే విధంగా ప్రభుత్వాం జీవో ఇవ్వాలని ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని ఎఫ్ఆర్ఎస్ఏ యాప్ రద్దు చేయాలని మెనూ క్వాంటిటీ పెంచాలని ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్,టై, బెల్టు, బూట్లు, ఇవ్వాలని అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదు ఆన్లైన్ వర్క్ తగ్గించాలని తదితర డిమాండ్లతో కొవ్వూరు ప్రాజెక్టులోని అన్ని సచివాలయాల్లో వినతి పత్రాలు అందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు.



# బిషప్ విలియమ్స్ పై కొంతమంది నాయకులు దుష్ప్రచారం గ్రామస్తులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఇఫ్రాయిమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫాథర్ విలియమ్స్, ఆయన కుమారులు మనస్నే లు పేద ప్రజలను ఆదుకోవటానికి అనేక సేవ కార్య క్రమాలు చేపట్టి వారికి అండగా నిలబడుతున్నారని తాళ్లపూడి మండలానికి చెందిన పోచవరం, తుపాకుల గూడెం, రాగోలపల్లి, పేద ప్రజలకు ఎన్నోవిదాల సహకారం అందిస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాటి మంచి వ్యక్తుల పై గ్రామం లోని కొంత మంది సేవా కార్యక్రమాలు తో, మతం పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించు కుంటున్నారని పిర్యాదు చేయ టాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, శుక్రవారం తాళ్లపూడి తహసీల్దారు లక్ష్మీ లావణ్య కు వినతి పత్రాన్ని అంధ చేశారు. అది ఒక చారిటిబుల్ ట్రస్ట్ అని సేవలు తప్ప మరే కార్యక్రమాలు జరగటం లేదని పేదలకు అండగా ఉన్న ఆయన.పై వచ్చిన ఫిర్యాదుల పై పూర్తి విచారణ జరుపుకోవచ్చని వారు వినతి పత్రం లో పేర్కొన్నారు. గ్రామాలకు చెందిన ఫాస్టర్లు, సేవలు అందుకుంటున్న అభిమానులు ధర్మయ్య, పౌలు, బంగార్రాజు, మనోహరం తదితరులు 50 మందికి.పైగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.4 కార్యక్రమాల్లో సైతం ఆయన సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.




# బిషప్ విలియమ్స్ పై కొంతమంది నాయకులు దుష్ప్రచారం గ్రామస్తులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఇఫ్రాయిమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫాథర్ విలియమ్స్, ఆయన కుమారులు మనస్నే లు పేద ప్రజలను ఆదుకోవటానికి అనేక సేవ కార్య క్రమాలు చేపట్టి వారికి అండగా నిలబడుతున్నారని తాళ్లపూడి మండలానికి చెందిన పోచవరం, తుపాకుల గూడెం, రాగోలపల్లి, పేద ప్రజలకు ఎన్నోవిదాల సహకారం అందిస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాటి మంచి వ్యక్తుల పై గ్రామం లోని కొంత మంది సేవా కార్యక్రమాలు తో, మతం పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించు కుంటున్నారని పిర్యాదు చేయ టాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, శుక్రవారం తాళ్లపూడి తహసీల్దారు లక్ష్మీ లావణ్య కు వినతి పత్రాన్ని అంధ చేశారు. అది ఒక చారిటిబుల్ ట్రస్ట్ అని సేవలు తప్ప మరే కార్యక్రమాలు జరగటం లేదని పేదలకు అండగా ఉన్న ఆయన.పై వచ్చిన ఫిర్యాదుల పై పూర్తి విచారణ జరుపు కోవచ్చని వారు వినతి పత్రం లో పేర్కొన్నారు. గ్రామాలకు చెందిన ఫాస్టర్లు, సేవలు అందు కుంటున్న అభిమానులు ధర్మయ్య, పౌలు, బంగార్రాజు, మనోహరం తదితరులు 50 మందికి.పైగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.4 కార్యక్రమాల్లో సైతం ఆయన సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.




# డి డి రావు ఆధ్వర్యంలో బాధిత విద్యార్థులకు 37వేలు ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి, బల్లిపాడు నవంబర్ 14: ఇటీవల ప్రమాదంలో గాయపడి కాళ్ళు విరిగిన వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సాయం కొరకు ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు వాట్స్ యాప్ సందేశం ఉపాధ్యాయులకు పంపి తన స్టేటస్ లో కూడా పెట్టారు. స్పందించిన ఉపాధ్యాయులు, స్నేహితులు 37 వేల రూపాయలు తన అకౌంట్ కు జమ చేయగా వాటిని శుక్రవారం బోడపాటి ధరణికి 10వేల రూపాయలు హాస్పిటల్ నందు, గండి శ్రీలక్ష్మికి 14వేల రూపాయలు, మెల్లిమి పోసమ్మకు 12 వేల రూపాయలు బల్లిపాడులో వారి ఇంటి వద్ద ఉపాధ్యాయులతో కలసి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ అవసరార్దులకు సాయం చేద్దామని కేవలం వాట్స్ యాప్ ద్వారా తెలియజేసిన వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు, స్నేహితులకు ధన్యవాదములు తెలిపారు. అలాగే బాధిత విద్యార్థులకు ఉచిత వైద్య సాయం అందించిన హాస్పిటల్ నిర్వాహకులు సుధీర్ మరియు గూడా రాజులు కూడా అభినంద నీయులు అన్నారు. అలాగే హాస్పిటల్ సిబ్బందిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావుతో పాటు మహిళా ఉపాధ్యాయులు శేషాబాయమ్మ, కనకదుర్గ, పద్మావతి, ఉపాధ్యాయులు శంకరం, నాని, రామకృష్ణ, సనపల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు సమాజంలో పేదలకు సహాయం అందిస్తూ సమాజ సేవలో లైన్స్ క్లబ్ నిరంతరం నిమగ్నమై ఉంటుందని కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని రెండవ వార్డ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు చిన్నారులకు కొవ్వూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్ను లు, స్వీట్స్ పంపిణీ చేశారు. సందర్భంగా కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు మాట్లాడుతూ భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు.. బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు పెన్నులు స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సమాజంలో సేవలు అందించడంలో లైన్స్ క్లబ్ నిరంతరం పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు లైన్స్ క్లబ్ సభ్యులు బూరుగుపల్లి వెంకటేశ్వరరావు మహమ్మద్ హుస్సేన్ కూచిపూడి సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాన రాజబాబు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అకిరా ఆస్పత్రి ఉచిత కంటి వైద్య శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాజమండ్రి అకిరా ఐ హాస్పిటల్ వాళ్ళు పెద్దేవం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత శిబిరం కార్యక్రమం లో 150 కి టెస్టులు చెయ్యడం జరిగింది అలాగే 10 మందిని ఆపరేషన్ కొరకు వ్యాన్లో హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా సర్పంచ్ తిగురిపల్లి వెంకటరావు,ఉప సర్పంచ్ తోట రామకృష్ణ,ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు పాల్గొన్నారు



